## టెలికాం సంస్థలకు ట్రాయ్ కొత్త నిబంధనలు..

ఢిల్లీ: టెలికాం కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సిన కొత్త నిబంధనలను టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తాజాగా విడుదల చేసింది. ఈ నిబంధనలు పాటించని కంపెనీలకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. ఇక ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త సేవా నిబంధనల ప్రకారం, జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ప్రీపెయిడ్ వినియోగదారులకు అయితే కనెక్షన్ చెల్లుబాటు గడువు పెంచాలి. నెట్‌వర్క్ అంతరాయం 24 గంటలకు మించితే సర్వీసు ప్రొవైడర్లు అద్దెలో కొంత భాగాన్ని రిబేటుగా ఇవ్వాల్సి ఉంటుంది. పోస్ట్ పెయిడ్ వినియోగదార్లకు వచ్చే బిల్ సైకిల్లో వాటిని చూపించాలి. 12 గంటలకు పైగా అంతరాయం ఉన్నా అద్దెలో రిబేటు లేదా వ్యాలిడిటీ కొనసాగింపునకు దానికి ఒక రోజుగానే పరిగణించాల్సి ఉంటుంది. వారం రోజుల్లోగా నెట్వర్క్ సమస్య లేకుండా చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో మాత్రమే, ఈ ప్రయోజనాలను అందించాల్సిన అవసరం ఉండదు.

జరిమానాలు ఇలా..

నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50,000 నుంచి రూ.1లక్షకు పెంచింది ట్రాయ్. నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.1 లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షల మేర జరిమానాను విధిస్తుంది. ప్రైమరీ, సెల్యులార్ మొబైల్ సర్వీసెస్, బ్రాడ్ బ్యాండ్ సేవలు, బ్రాడ్ బ్యాండ్ వైర్లెస్ సేవలకు ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి. ఫిక్స్డ్ లైన్ సర్వీసు ప్రొవైడర్లు అయినా పోస్ట్ పెయిడ్, ప్రీ పెయిడ్ కస్టమర్లకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. తమ నెట్‌వర్క్‌లోని వైఫల్యానికి మూడు రోజుల్లోగా పరిష్కారం చూపాల్సిందే. చెల్లింపు చేసిన 7 రోజుల్లో బ్రాడ్ బ్యాండ్ సర్వీసు ప్రొవైడర్లు 98 శాతం కనెక్షన్లను యాక్టివేట్ చేయాలి. టెల్కోలు తమ వెబ్‌సైట్లలో సర్వీసు ప్రకారం (2జీ, 3జీ, 4జీ, 5జీ) జియో స్పేషియల్ కవరేజీ మ్యాప్లను వినియోగదారుల సౌకర్యం కోసం తప్పకుండా ఇవ్వాల్సి ఉంటుంది.కాగా, మరో ఆరు నెలల తర్వాత ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు టెలికాం ఆపరేటర్ల నుండి జవాబుదారీతనం ఉండేలా చూడటమే లక్ష్యంగా కొత్త నిబంధనలను ట్రాయ్ తీసుకువస్తోంది. ఈ నిబంధనలను అమలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవల్లో వినియోగదారుల సంతృప్తి, విశ్వసనీయతను పెంచడానికి ట్రాయ్ ప్రయత్నిస్తుంది.

## సోమాలియాలో ఉగ్రదాడి... 32 మంది మృతి

ఢిల్లీ : సోమాలియా రాజధాని మొగదిషులోని రద్దీగా ఉండే బీచ్‌లో ఉగ్రవాదులు పంజా విసిరారు. బీచ్‌లోని ఓ రెస్టారెంట్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడగా 32 మంది మరణించారు, మరో 63 మంది గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన దాని ప్రకారం, ముష్కరుల్లో ఒకరు వంటినిండా పేలుడు పదార్థాలు అమర్చుకుని తనను తాను పేల్చుకున్నాడు. మిగతా ముష్కరులు తమ వద్ద ఉన్న తుపాకులతో కాల్పులు జరిపారని తెలిపారు. భయంతో అందరూ ఒక్కసారిగా అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించారు. పేలుడు తీవ్రతకు బీచ్‌లో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటన జరిగిన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని ఎదురు కాల్పులు జరపగా, ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. మరో ఉగ్రవాదిని సజీవంగా పట్టుకున్నారు. ఈ దాడికి తామే బాధ్యులమని అల్‌ఖైదా అనుబంధం సంస్థ అల్ షబాబ్ ప్రకటించింది. ఘటనలో గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అల్-ఖైదా అనుబంధ గ్రూపు అల్ షబాబ్ చాలా సంవత్సరాలుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తుంది. గత సంవత్సరంలో ఇదే బీచ్ లో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో తొమ్మిది మంది చనిపోయారు. అంతకుముందు సోమాలియాలో అక్టోబర్ 2022లో రద్దీగా ఉండే మార్కెట్‌లో కారు బాంబు దాడి జరగ్గా 100 మంది మరణించగా, 300 మంది గాయపడ్డారు. ఈ దాడికి కూడా అల్-షబాబ్, తీవ్రవాద ఇస్లామిస్ట్ గ్రూప్ బాధ్యత వహించింది.

## ఫోన్లకు ఫేక్? మెసేజ్?..
## ఎస్బీఐ ఖాతాదారులకు కేంద్రం హెచ్చరిక!

ఢిల్లీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు అలర్ట్! మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ ఉన్నాయని, వాటిని క్లైమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఓ ఫేక్ మెసేజ్ తాజాగా సర్క్యూలేట్ అవుతోంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నకిలీ ఎస్ఎంఎస్‌లకు ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఎస్బీఐ ఖాతాదారులకు సూచించింది. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దని వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ లో ఈ హెచ్చరికను షేర్ చేసింది. అయితే, ఎస్‌బీఐ బ్యాకింగ్‌కు సంబంధించి ఫేక్ మెసేజ్‌లు సర్క్యూలేట్ కావడం ఇదే మొదటిసారి కాదు.

ఫేక్ మెసేజ్‌లో ఏముందంటే..

"ప్రియమైన కస్టమర్, మీ ఎస్బీఐ నెట్‌బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్‌ల (రూ. 9980.00) గడువు నేటితో ముగుస్తుంది! ఇప్పుడు ఎస్బీఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రీడీమ్ చేసుకోండి. నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది" అనేది ఫేక్ మెసేజ్ సారాంశం. ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.

### బతికిస్తున్నారా.. చంపేయాలని చూస్తున్నారా..
## కేంద్రంపై షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి

విశాఖ ఉక్కును ప్రేవేటికరించమని చెప్పి దాన్ని బతికించారా? లేక నిధులు ఇవ్వకుండా చంపాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అనే సామెతలా కేంద్ర తీరు ఉందని మండిపడ్డారు. ఆరు వేల కోట్ల అప్పుల్లో ఉన్నామని, ఉక్కు తయారీకి ముడిపదార్థాలు నిండుకున్నాయని, కొనేందుకు చిల్లగవ్వ కూడా లేదని, ఈ నెల జీతాలు కూడా ఇవ్వడం కష్టమేనని యాజమాన్యం చేతులెత్తేస్తుంటే.. మోదీకి కనీసం చీమైనా కుట్టినట్లు లేదని షర్మిల మండిపడ్డారు. పోనీ అప్పు తెద్దామా అంటే గ్యారంటీకి కూడా కనికరం లేదని అన్నారు. ఏపీ ఎంపీల మద్దతుతో మూడోసారి గద్దెనెక్కిన మోదీ.. ఆంధ్రుల తలమానికమైన విశాఖ ఉక్కుపై డబుల్ గేమ్ ఆడుతున్నారని షర్మిల విమర్శించారు. లేదు లేదు అంటూనే ఆయన దోస్తులకు విశాఖ ఉక్కును కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిచంఆరు. కుక్కను చంపాలంటే దానిపై పిచ్చిదనే ముద్ర వేసినట్లుగా.. విశాఖ స్టీల్‌కు ఒక్క రూపాయి సహాయం చేయకుండా వెంటిలేటర్ మీదకు నెట్టారని అన్నారు. నిధులు ఇవ్వకుండా సైలెంట్‌గా విశాఖ ఉక్కును నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే అదానీ, అంబానీ, జిందాల్ వంటి వాళ్లకు విశాఖ ఉక్కును కట్టబెట్టే ముహూర్తం కూడా ఫిక్స్ చేశారని పేర్కొన్నారు. ఏపీ బీజేపీ నేతలను, కూటమిలో భాగస్వామ్యమైన టీడీపీ, జనసేన పార్టీలను హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేకుంటే.. ప్లాంట్ బలోపేతంపై మీకు చిత్తశుద్ధి ఉంటే.. తక్షణం ఆర్థిక సాయం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌కు కావాల్సిన ముడి పదార్థాలు వెంటనే సమకూర్చాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్లాంట్‌కు పునర్వైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### ఏపీ ప్రభుత్వం గొప్ప శుభవార్త..
## ఆగస్ట్ 15న మూడు పథకాలు

మొదటి పేజి తరువాయి



సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్న క్యాంటిన్ లు, ఆర్టీసీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకాలను అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం గత కొద్దిరోజులుగా సీఎం చంద్రబాబు పలు శాఖలపై వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. అంతేగాక పలు శాఖల నుంచి నివేధికలు కూడా తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే రవాణా, ఆర్టీసీ శాఖలపై జరిపిన సమీక్షలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అధికారులతో చర్చ జరిపారు. తెలంగాణ, కర్ణాటకలో అమలవుతున్న విధానం పై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ పథకంతో నెలకు రూ.250 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు సీఎంకు సూచించారు. అలాగే అన్నా క్యాంటీన్లు, తల్లికి వందనం పథకాల అమలుకు కూడా సన్నాహాలు మొదలు పెట్టారు. ఇందులో తల్లికి వందనం పథకం కోసం ఇదివరకే మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. ఇక గత ప్రభుత్వం మూసివేసిన అన్నాక్యాంటీన్లను విడతల వారిగా తిరిగి ప్రారంభించనున్నారు. ఇందులో తొలివిడతలో రాష్ట్రవ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ఇదివరకే వెల్లడించింది. ఇదిలా ఉండగా.. మంగళగిరి పర్యటనలో భాగంగా శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ కు చేరుకున్నారు. చంద్రబాబును కలిసేందుకు టీడీపీ అభిమానులు టీడీపీ కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. అలాగే సీఎంను కలిసి వినతి పత్రాలు ఇచ్చేందుకు రాష్ట్రనలుమూలల నుంచి బాధితులు పెద్ద ఎత్తున మంగళగిరికి చేరుకున్నారు. దీంతో ఎన్టీఆర్ భవన్ కిటికిటలాడుతుంది. సీఎంను వినతి పత్రాలు ఇచ్చేందుకు వచ్చిన బాధితులకు కార్యాలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి వినతి పత్రాలు తీసుకోవడమే గాక వారి బాధలను అడిగితెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలపై కొందరు వినతి సమర్పించగా.. వైసీపీ ప్రభుత్వ వేధింపులతో బాధితుల్లా మిగిలామని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని బాధితులకు స్వయంగా సీఎం హామీ ఇచ్చారు.

# బాబుని మెచ్చుకుంటున్న కాంగ్రెస్ !

మొదటి పేజి తరువాయి



మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు కూడా కూటమికి నిర్మాణాత్మకమైన సహకారాన్ని అందిస్తున్నాయి. నాలుగవ సారి సీఎం అయిన చంద్రబాబు చేసుకున్న అదృష్టం ఇది అని అనుకోవచ్చు. దానితో పాటు వైసీపీ పాలనను చూసిన తరువాత బాబు బెటర్ అన్న భావన కూడా కావచ్చు. ఏ మాట ఆ మాట చెప్పుకోవాలీ అంటే సగటు ప్రజానీకంలోనూ గతంలో బాబు పట్ల ఎంతో కొంత వ్యతిరేకత ఉండేది. కానీ అయిదేళ్ల వైసీపీ పాలన చూసిన తరువాత వారికి బాబులో ఉత్తమ పాలకుడు కనిపిస్తున్నారు అని అంటున్నారు. ఆ తేడాను కళ్ళకు కట్టినట్లుగా చూపించిన జగన్ కి నిజంగా బాబు థాంక్స్ చెప్పుకోవాల్సింది అని అంటున్నారు. ఇక వామపక్షాలు కూడా టీడీపీ కూటమి పాలన సవ్యంగా సాగాలనే కోరుకుంటున్నారు. ఉభయ వామ పక్షాలకు చెందిన రాష్ట్ర అధినేతలు బాబుని కలసి వచ్చారు. ఆయన పాలనలో బాగున్నవి చెప్పి మరీ సమస్యల మీద వినతి పత్రాలు ఇచ్చారు. ఇక లేటెస్ట్ గా కాంగ్రెస్ సీనియర్ నేత సీడబ్ల్యూసీ మెంబర్ కూడా అయిన ఎన్ రఘువీరారెడ్డి సైతం బాబు పాలనను మెచ్చుకున్నారు. ఇది నిజంగా గొప్ప విషయమే అని అంటున్నారు. రఘువీరా సీఎం చంద్రబాబు మడకశిర పర్యటన మీద సంచలన వ్యాఖ్యలే చేశారు. చంద్రబాబు సీఎం హోదాలో పాల్గొన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని సైతం ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నిర్వహించారు అని రఘువీరా మెచ్చుకున్నారు అంటే బాబుకు అది మెచ్చుతునకే అని భావించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి బలవంతంగా జనాలను సమీకరించలేదని ఆయన చెప్పారు. స్వచ్ఛందంగా వచ్చిన జనాలతోనే బాబు నేరుగా మాట్లాడటం గొప్ప విషయం అని రఘువీరా అన్నారు. ఇక గడచిన పదేళ్లుగా మడకశిర ప్రజలు అనేక సమస్యల్తో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించేలా ఆ దేవుడు బాబుకు మంచి అవకాశం కల్పించాలని కోరుకుంటున్నట్లుగా రఘువీరా చెప్పారు. మొత్తానికి చూస్తే బాబు కాంగ్రెస్ తీవ్రంగా విభేదించే ఎన్డీయే కూటమిలో ఉన్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి కాంగ్రెస్ కి పడదు. అయినా సరే బాబు పట్ల కాంగ్రెస్ జాతీయ నాయకత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం వరకూ ఎవరూ కూడా ఏమీ అనని వాతావరణం ఉంది. ఏపీ కాంగ్రెస్ నాయకులు అయితే బాబు పట్ల సాఫ్ట్ కార్నర్ తోనే ఉంటున్నారు అని అంటారు. ఏపీసీసీ చీఫ్ షర్మిల సైతం వైసీపీనే విమర్శిస్తూ వస్తున్నారు. ఆమె సంగతి పక్కన పెడితే రఘువీరా కాంగ్రెస్ లో కీలకంగా ఉన్నారు. ఆయన బాబు పాలన బాగుందని మెచ్చుకోవడం అంటే ఒక విధంగా కాంగ్రెస్ ని సైతం మెప్పించిన బాబుకు ఏపీలోనే కాదు జాతీయ స్థాయిలోనూ ఎదురు లేదని అంటున్నారు. వైసీపీ ఇండియా కూటమిలో చేరుతుందని ఈ మధ్యన జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్న రఘువీరా ఈ రకమైన స్టేట్మెంట్ ఇవ్వడం అంటే కాంగ్రెస్ ఏపీ విషయంలో ఆప్షన్లు అలా ఉంచుకుందా అన్న చర్చ అయితే సాగుతోంది.

# దూరంగా జరుగుతూ జగన్ సంచలన నిర్ణయం ?




అమరావతి: వైసీపీ అధినేత జగన్ ని ఓటమి ఒక్క లెక్కన ఉండనీయడం లేదు. ఆయన తాడేపల్లికి చుట్టపు చూపుగానే వచ్చి పోతున్నారు. ఎక్కువ సమయం బెంగళూరులోనే గడుపుతున్నారు. అయితే ఈసారి జగన్ దీర్ఘకాలం పాటు విదేశీ యాత్రకు ప్లాన్ చేసినట్లుగా చెబుతున్నారు. ఈ మేరకు ప్రచారం అయితే సాగుతోంది. లండన్ లో జగన్ ఇద్దరు కుమార్తెలు చదువుతున్నారు. సీఎం గా బిజీగా ఉన్నప్పటికీ జగన్ దంపతులు ప్రతీ ఏటా లండన్ వెళ్తూ వచ్చారు. ఇక ఎన్నికలు ముగిసి ఫలితాలు రాకముందు జగన్ విదేశీ యాత్ర చేపట్టారు. జూన్ 2న ఆయన తిరిగి ఏపీకి చేరుకున్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మరోసారి విదేశాలకు వెళ్లాలన్న ఆలోచన జగన్ కి కలిగిందని ప్రచారం సాగుతోంది. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కి హనీమూన్ పీరియడ్ సాగుతోంది. ప్రజలు కూడా కూటమి వైపే చూస్తున్నారు. పార్టీ నాయకులు కూడా ఇంకా తాము పోరాటానికి సిద్ధంగా లేమని చెబుతున్నారు. సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లాంటి వారు అయితే కూటమికి కనీసంగా ఏడాది పాటు టైం ఇవ్వాలని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో ఉండి చేసేది లేదని భావించి జగన్ బెంగళూరుకు తరచూ వెళు_న్నారు అని అంటున్నారు. ఇక బెంగళూరు నుంచి కూడా లండన్ వెళ్లాలని కూడా ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. అందుకే జగన్ దంపతులు తమ పాస్ పోర్టులను రెన్యూవల్ చేయించుకున్నారని అంటున్నారు. జగన్ విదేశీ యాత్ర చేయాలంటే కచ్చితంగా కోర్టు అనుమతి ఇవ్వాలి. మరి జగన్ కి రెండు నెలల క్రితమే పదిహేను రోజుల పాటు విదేశీ యాత్రకు అనుమతి సీబీఐ కోర్టు ఇచ్చింది. మరోసారి అంటే ఇస్తుందా లేదా అన్నది చర్చగా ఉందిట. అయితే కోర్టు ఇస్తుందని భావించే జగన్ లండన్ టూర్ కి ఏర్పాట్లు చేసుకుంటున్నారు అని అంటున్నారు. లండన్ లో కొంతకాలం గడిపి ఓటమి నుంచి పూర్తి స్థాయిలో తేరుకుని ఏపీకి తిరిగి రావాలని జగన్ భావిస్తున్నారని అంటున్నారు. ఈ లోగా ఏపీ రాజకీయాల మీద ఫుల్ క్లారిటీ వస్తుందని కూడా తలపోస్తున్నారుట. ఏపీలో అధికార కూటమి మీద ఏ కాస్తా వ్యతిరేకత వచ్చినా దానిని అందుకుని జనంలోకి వెళ్లేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారు. అయితే కనీసంగా ఆరు నెలల సమయం అయినా దానికి పడుతుందని అంటున్నారు. ఇంకా బిగిసి రెండు నెలలే అయింది. ఇక మరో వైపు అధికార కూటమి గత అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వం మీద శ్వేతపత్రాలు రిలీజ్ చేస్తూ జనంలో దోషిగా నిలబెడుతోంది. అంతే కాదు వీటిని అడ్డం పెట్టుకుని చర్యలకు దిగుతోంది. ఏ విధంగా చూసినా రాజకీయ వాతావరణం పూర్తి ప్రతికూలంగా ఉండడంతో కొన్నాళ్ల పాటు లండన్ లో ఉండడం బెస్ట్ అని జగన్ భావిస్తున్నారు అని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. మొత్తం మీద చూస్తే జగన్ తాడేపల్లి టూ లండన్ వయా బెంగళూరు గా టూర్ ని డిజైన్ చేసే పనిలో ఉన్నారని పుకార్లు షికారు చేస్తున్నాయి. మరి ఇందులో నిజమెంత ఉందో చూడాల్సి ఉంది. ఏది ఏమైనా వైసీపీ అధినేత ఏపీకి దూరంగా దేశానికే దూరంగా ఉంటే అది వైసీపీకి ఎంత వరకూ లాభం చేస్తుంది ఎంత వరకూ చేటు తెస్తుంది అన్న చర్చ కూడా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఈ మాట అనే హక్కుందా కేటీఆర్?

మొదటి పేజి తరువాయి



చేతి నుంచి పవర్ చేజారిన తర్వాత మరోలాంటి మాటలు మాట్లాడతారన్న పేరును ఇప్పటికే తెచ్చుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్.. మరోసారి తనవైపు వేలెత్తి చూపే వ్యాఖ్యలు చేశారు. ప్రతి విషయంలోనూ ప్రభుత్వాధినేతపై కస్సుమని లేచే ఆయన.. నిత్యం ఏదో ఒక సవాలు విసురుతూ ఉండటం మామూలైంది. రాజకీయం అన్న తర్వాత ఇలాంటివి మామూలే కదా? అని అనుకోవచ్చు. పదేళ్ల అధికారంలో ఉన్న వేళలో.. ఒక్క సందర్భంలో కాకుంటే ఒక్క సందర్భంలోనూ తానిప్పుడు చెబుతున్నవేమీ చేయని కేటీఆర్.. ఇప్పుడు మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ ను చేయాలని కోరటంలో అర్థం లేదు. మొన్నటికి మొన్న అసెంబ్లీ బయటకు వెళ్లి.. దారిన వెళ్లే వారిని ఆపి కరెంటు ఎవరి ప్రభుత్వంలో బాగుందో అడుగుదామా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు కేటీఆర్ వంతైంది. దొంగచాటుగా ఏదో రాసుకొని వచ్చి ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగుల్ని మోసం చేశారని.. దానిపై చర్చకు అవకాశం కోరితే స్పీకర్ నో చెప్పారన్న కేటీఆర్.. "ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతల్ని నిలదీయాలి. స్వయంగా రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వచ్చి.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. మీరు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడున్నాయి? దమ్ముంటే..రాహుల్.. రేవంత్ రెడ్డిలు అశోక్ నగర్ కు రావాలి. మేమంతా వస్తాం. మీరు ఒక్క ఉద్యోగం ఇచ్చినట్లు అశోక్ నగర్ లో విద్యార్థులు చెబితే.. మేమంతా రాజీనామాలు పెట్టి వెళ్లిపోతాం" అంటూ సవాలు విసిరారు. అంతేకాదు.. తమ ప్రభుత్వంలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్లుగా చెప్పుకోవటం మోసం కాదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి సిటీ సెంట్రల్ లైబ్రరీకి రావాలని.. అక్కడికి వస్తే విద్యార్థులే తరిమి కొడతారన్నారు. అయితే.. ఇక్కడ కేటీఆర్ మాటలకు సంబంధించిన ఒక స్పష్టత ఇవ్వాలి. కేటీఆర్ చెప్పినట్లుగా కేసీఆర్ ప్రభుత్వంలో 30వేల ఉద్యోగాలకు సంబంధించి నియామకాలు పూర్తి చేశారు కానీ.. నియామక పత్రాలు ఇవ్వలేదు. నియామక పత్రాలు ఇస్తే కానీ ఉద్యోగాలు రావు. అవి రావాలంటే ఆర్థిక శాఖలో అనుమతులతో పాటు.. వారి జీతాలకు సంబంధించిన నిధులకు సంబంధించిన పలు నిర్ణయాల్ని తీసుకోవాలి. పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ కేసీఆర్ ఆ పని చేయలేదు. రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చినంతనే.. ఎంపికైన నియామక పత్రాలు అందుకోని 30 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశారు. ఇది పెద్ద విషయం కాదా? అన్నది ప్రశ్న. ఒకవేళ.. అది చాలా సింపుల్ విషయమే అయితే.. కేసీఆర్ సర్కారులో ఆ ప్రక్రియను పూర్తి చేస్తే ఎవరు మాత్రం అడ్డుకునేవారు? చేతిలో అధికారం ఉన్నప్పుడు చేయని పని.. రేవంత్ చేసిన వైనాన్ని పక్కన పెట్టేసి.. రేవంత్ దొంగ పని చేసినట్లుగా వ్యాఖ్యలు చేయటంలోనే కేటీఆర్ రాజకీయం అర్థమవుతుంది. ఇక.. తరచూ ముఖ్యమంత్రి రేవంత్ ను అక్కడకు రా.. ఇక్కడకు రా.. తాము కూడా వస్తామని చెప్పే కేటీఆర్.. తాము అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ రోజైనా విపక్ష సభ్యులను తీసుకొని వెళ్లి.. ఇప్పుడు సవాలు విసిరినట్లుగా చేశారా? చేసి ఉంటే.. ఈ రోజున రేవంత్ ను సవాలు విసరటంలో అర్థముంది. అందుకు భిన్నంగా సవాలు విసరటం ద్వారా కేటీఆర్ తనను తాను తగ్గించుకుంటున్నారని చెప్పాలి. ఇలా పిలిచే నైతిక హక్కు కేటీఆర్ కు ఉందా? అన్నది పెద్ద ప్రశ్న. పదేళ్ల పవర్ లో ఉన్న వేళలో.. నేల మీద నడవని కేటీఆర్ అంటూ ఆయన మీద పెద్దఎత్తున విమర్శలు ఉన్నాయి. అలాంటి ఆయన.. ఈ రోజున ముఖ్యమంత్రి రేవంత్ అశోక్ నగర్ కు రావాలని సవాలు విసిరే కన్నా.. కాస్తంత టైమిచ్చి ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## కేరళకు భారీ సాయం ప్రకటించిన కర్ణాటక

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనలో ఇప్పటి వరకూ 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కష్టకాలంలో బాధితులను ఆదుకునేందుకు పలువురు ప్రముఖులు తమ వంతు సాయం అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతలు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించిన విషయం తెలిసిందే. తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్న హస్తం అందించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న కేరళకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. "మా మద్దతు ఉంటుందని నేను కేరళ సీఎం పినరయి విజయన్‌కు హామీ ఇచ్చాను. కర్ణాటక బాధితులకు మా ప్రభుత్వం 100 ఇళ్లను నిర్మించి ఇస్తుంది. కలిసి మేము పునర్నిర్మిస్తాము, ఆశలను పునరుద్ధరిస్తాము" అని సిద్ధరామయ్య ట్వీట్ చేశారు. కాగా, జులై 30 తెల్లవారుజామున వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 500 మందికి పైగా గాయపడ్డారు. ఈ విపత్తు తర్వాత 300 మంది ఆచూకీ లేకుండా పోయారు. విధ్వంసం మధ్య రెస్క్యూ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తోంది. ధ్వంసమైన ఇళ్లు, భవనాల శిథిలాల గుండా బృందాలు బాధితుల కోసం వెతుకుతున్నాయి.


## త్రుటిలో మూడో పతకం చేజార్చుకున్న మనుభాకర్

మొదటి పేజి తరువాయి

25 మీటర్ల పిస్టోల్ విభాగంలో ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో ఆమె మహిళల విభాగంలో ఒక కాంస్యాన్ని, మిక్స్ విభాగంలో మరో కాంస్యాన్ని గెలుచుకుంది. రెండు పతకాలతో ఆమె భారత్ తిరిగిరానుంది. ఫైనల్‌లో స్టేజ్ వన్‌ను మనుభాకర్ కాస్త నెమ్మదిగా ప్రారంభించింది. ఇక్కడ సిరీస్ 1లో కేవలం 2 షాట్లను మాత్రమే కొట్టింది. ఆ తర్వాత మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. సిరీస్ 2లో నాలుగు, సిరీస్ 3లో నాలుగు షాట్లు కొట్టి పైకి ఎగబాకింది. సిరస్ 6 వరకు అత్యుత్తమంగా షూట్ చేసిన మనుభాకర్ ఏకంగా రెండో స్థానానికి చేరుకుంది. ప్రత్యర్థి షూటర్లు కూడా మంచి ప్రదర్శన కనబరచడంతో పోటీని ఎదుర్కొంది. ఎలిమినేషన్ చివరి సిరీస్ 8లో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టడంతో మనుభాకర్ రేసులో వెనుకబడిపోయింది. హంగేరీ అథ్లెట్ కామెలీ 3 షాట్లతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో మనుభాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో తాను భయాందోళనలకు గురయ్యానని మనుభాకర్ వెల్లడించింది. పతకం కోసం తన వంతు ప్రయత్నం చేశానని పేర్కొంది. అయితే పరిస్థితులు తనకు అనుకూలంగా కనిపించలేదన్నారు. ఒలింపిక్స్ నేపథ్యంలో సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నట్లు పేర్కొంది. తాను రెండు పతకాలు గెలవడానికి ఇది దోహదపడిందని పేర్కొంది. అయితే ఈ రోజు తనకు దురదృష్టకరమైన రోజు అని వాపోయింది.

## టీడీపీ పథకాలేనా? జనసేన ఇచ్చిన హామీలను కూడా అమలు చేయండి..


మొదటి పేజి తరువాయి



చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కాపు బలిజ సంక్షేమ నాయకుడు చేగొండి హరిరామ జోగయ్య సంచలన లేఖ రాశారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన హామీ ఇచ్చిన షణ్ముఖ వ్యూహం పథకాలను కూడా వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు షణ్ముఖ వ్యూహంలోని పథకాలు కూడా ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైనవని హరిరామ జోగయ్య అభిప్రాయపడ్డారు. వీటిని సూపర్ సిక్స్ పథకాలతోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జనసేన షణ్ముఖ వ్యూహం హామీల్లో ఒకటైన యువకులకు రూ.10 లక్షల వరకు రాయితీ ఇచ్చే సౌభాగ్య పథకం బృహత్తరమైనదని ఆయన పేర్కొన్నారు. సంపద చేకూర్చే ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు రెండు నెలలు అవుతుంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారు. కానీ ఎన్నికల సమయంలో జనసేన ఇచ్చిన షణ్ముఖ వ్యూహం హామీలను మాత్రం పక్కనపడేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ సైతం దీని గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఇలాంటి సమయంలో షణ్ముఖ వ్యూహం హామీలను హరిరామ జోగయ్య ప్రకటించడం సంచలనంగా మారింది.

## ప్రతి మండలంలో ఓ భూ కుంభకోణం...

మొదటి పేజి తరువాయి



గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడ్డారు. దీంతో బాధితులు సీఎం చంద్రబాబును కలుస్తున్నారు. ప్రతి శనివారం ప్రజలను కలిసి వినతులను స్వీకరిస్తున్న ఆయన వద్దకు ఎక్కువగా భూ కుంభ కోణాలకు సంబంధించిన ఫిర్యాదులే వస్తున్నాయి. ప్రతి మండలం లోనూ భూ కుంభకోణం జరిగినట్లు చంద్రబాబు దృష్టికి వచ్చాయి. దీంతో ఆయన సంచలన నిర్ణయం తీసుకున్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ప్రజా వినతులు స్వీకరించిన చంద్రబాబు మీడియాలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి మండలంలోనూ ఓ భూ కుంభకోణం జరిగిందని, చర్యలు తీసుకోవాలని ప్రజలు తనకు వినతి పత్రాలు అందజేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా రీ సర్వే చేసిందని, తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబు చెప్పారు. జగన్ ప్రభుత్వం వల్ల దెబ్బ తిన్న వ్యవస్థలన్నింటిని గాడిలో పెడతామని, 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని చంద్రబాబు హెచ్చరించారు.

# మానుకోటలో స్వచ్ఛదనం పచ్చదనం



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** ఆగష్టు నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి 5 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చేపట్టవలసిన పనులు, మరియు విధులపై సూచనలు చేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లు సిపిఎం సుర్ణపు సోమయ్య, సిపిఐ అజయ్ సారధి రెడ్డి, డిఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, మెప్మా డిఎంసీ విజయ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ అధికారులు టీపీస్ ప్రవీణ్, ఆర్.ఐ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, రాజేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శివనాథ్ చిన్ని శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య



నందిగామ **(గౌతమ్ న్యూస్):** విజయవాడ శనివారం నాడు గురునానక్ కాలనీ ఎంపీ



కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ తెదేపా శ్రేణులతో కలసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శివనాథ్ చిన్ని శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

## తల్లి పాల వారోత్సవాల మీద అవగహన సదస్సు.డాక్టర్ అభినవ్



ఏటూరునాగారం(కన్నాయిగూడెం)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ముప్పనపల్లి గ్రామంలోతల్లిపాలవారోత్సవాల లో భాగంగా కన్నాయిగూడెం పరిధిలోని ఎస్సీ కాలనీ అంగన్వాడిసెంటర్లోబాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఇందులో భాగంగా తల్లిపాల యొక్క ఆవశ్యకత మరియు దానివల్ల వచ్చే లాభాలను వివరిస్తూ తల్లి పాలు పట్టించే విధానాన్ని వివరించి గర్భిణీ స్త్రీలు ప్రతి నెల తరచుగా ఆరోగ్య చెకప్ లకి రావాలని పలు సూచన సలహాలు చేసిన డాక్టర్ అభినవ్,అనంతరం గర్భిణీ స్త్రీలు బిడ్డ పాలు పెట్టేటప్పుడు ఎలాంటిజాగ్రత్తలుపాటించాలి,తెలియచేశారు. ఇదే విధంగా ముప్పనపల్లి గ్రామంలో యాంటీ లార్వా మెసేజ్ లో భాగంగా ఈరోజు మొదటి రౌండు ఏ సి ఎం స్ప్రేయింగ్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యాదికారి డాక్టర్ అభినవ్ పిహెచ్సి వైద్యాధికారి రావిష్, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఏఎన్ఎం కవిత ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు,గ్రామంలో ని గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఉన్నారు.

## 5 న పాల్వంచ లో జిల్లా సినియర్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్

**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.మహీధర్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో ఈ నెల 5 వ తేదీ సోమవారం ఉదయం 8 నుండి పాల్వంచ లోని శ్రీనివాస కాలనీ ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నందు జిల్లా సినియర్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహీధర్ తెలిపారు .ఈ ఎంపికలు స్త్రీ ,పురుషులకు మరియు 23 సంవస్త్రలా లోపు బాల ,బాలికలు లకు 100 ,400 ,800 ,1500 , 3000, 5000 మీటర్లు, పరుగు పందెం , అంశాలలో పోటిలు నిర్వహిస్తారని .ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 10 వ తేదీ లో మెదక్ లో జరుగనున్న రాష్ట్ర పోటీలకు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లోని క్రిడాకారులు ఈ నెల 5 న ఉదయం 8 గంటల కు అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్ సెల్ నెంబర్ 9963659598 సంప్రదించాలని తెలిపారు.

## దమ్మపేట సెర్ప్ ఏపీఎం ను సస్పెండ్ చెయ్యాలి

**24 నెలలు వివో ఏ వేతనం ఇవ్వకుండా మహిళల ను ఇబ్బందులు పెట్టిన ఏపీఎం.**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డి ఆర్ డి ఓ పిడి కి పిర్యాదు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** దమ్మపేట మండలం లో సెర్ఫ్ ఏ పీ ఎం నాగేశ్వరావు, సిసి కృష్ణవేణి నిర్లక్ష్యం కారణంగా వివో ఏ( గ్రామ దీపిక ) లకు రావాల్సిన 24 నెలల గౌరవ వేతనాలు ప్రభుత్వం నుండి మంజూరు అయ్యాక కూడా ఇవ్వకుండా బాధ్యత రాహిత్యం గా రీజక్ట్ కొట్టి వచ్చిన వేతనాలు వెనక్కు పంపి వివో ఏ లను ఇబ్బందులు కు గురి చేసున్న ఏపిఎం, సిసి కృష్ణ వేణి లను తక్షణం సస్పెండ్ చెయ్యాలి అని కోరుతు ఏఐటీయూసీ అనుబంధం వివో ఏ ల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య లు డి ఆర్ డి ఓ పిడి విద్యా చందన కి బాధితుల తో కలిసి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివో ఏ ల వేతనాలు నెలకు 3,900 ల తో నిత్యం ఎస్ హెచ్ జి గ్రూప్ ల కు సేవలు అందిస్తున్నారు అని కనీసం టి ఏ, డి ఏ లు సెల్ బిల్,జీరాక్స్ బిల్ కూడా ప్రభుత్వం అందించడం లేదు అని అన్ని కష్టాలు బరాంచి సేవలు చేస్తున్న వివోఏ లకు 6 నెలలకు ఒక్కసారి వచ్చే గౌరవ వేతనాలు ఇవ్వకుండా ఏపిఎం వచ్చిన జీతాలు వెనక్కు పంపటం దుర్మార్గం అని తక్షణం ఏపిఎం ,సి సి లను సస్పెండ్ చేసి రావాల్సిన జీతాలు తక్షణం అందించాలి అని కోరినారు. ఈ విశయం పై సెర్ఫ్ కమిషన్ దివ్య కి,మహిళ కమిషనర్ కు, మానవ హక్కుల సంఘానికి, ఎస్సీ ఎస్టీ కమిషన్ లను కలిసి పిర్యాదు చెయ్యనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా .పి.డి చందన జీతాలు ఇవ్వకుండా ఎందుకు జరిగిందో విచారణ చేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వివో ఏ లు నాగమణి. సీత. భార్గవి, రమ. శ్రీదేవి, భద్రమ్మ, వసంత. జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే మానుకోట మున్సిపాలిటీ, చూస్తే గ్రామపంచాయతీ కన్నా దారుణం

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాద్ జిల్లా మున్సిపాలిటీ నందు గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్న ప్రజలు. మున్సిపాలిటీ పరిధిలోని ఏటిగడ్డ తండా నందు 1967వ సంవత్సరంలో నిర్మించిన పిల్టార్ హౌస్ పంపింగ్ ను ఆనాటి శాసన సభ్యులు, సర్పంచ్లు శంకుస్థాపన చేసి మానుకోట గ్రామ పంచాయతీకి నీళ్లు అందించారు. కానీ గ్రామపంచాయతీ మున్సిపాలిటీ అయింది, ఇప్పుడు కొత్తగా జిల్లా అయి 8 సంవత్సరాలు గడుస్తున్నా, ఏరిగడ్డ తండా నందు ఉన్న పిల్లర్ హౌస్ ను రిపేర్లు చేసుకుంటూ వాటిని వాడుతున్నారు. ఆరు దశాబ్దాలు గడుస్తున్న సరిగ్గా వాటిని రిపేర్ చేస్తున్నారే తప్ప కొత్తవి బిగించలేకపోతున్నారు. మొత్తం మోటర్లు నాలుగు ఉంటే, వాటిలో ఒకటి మాత్రమే పనిచేస్తుంది. మిగతా మూడు మోటర్లు రిపేర్ ఉండడంతో మున్సిపాలిటీ ప్రజలకు నీరు అందక అవస్థలు పడుతున్నారు. అనుభవ లేని వారితో నడిపించుకుంటూ, బడ్జెట్ కేటాయించిన వృధా ఖర్చులు చేసుకుంటూ, మున్సిపాలిటీకి కన్నం







వేస్తున్నారు. ఆపరేటర్లు ఇద్దరు ఉన్న ఒక్కరికి కూడా శిక్షణ ఇవ్వకుండా, వారిని డ్యూటీలో పెట్టుకోవడం, అనుభవ లేని వారితోనే నడిపించుకుంటూ ఉంటే ఇలాగే మోటార్లు ఖాళీ బూడిద అవుతుంటాయి. పంపింగ్ హౌస్, ఫిల్టర్ హౌస్ కు వెళ్లే దారి బురదమయంగా, నడవడానికి కూడా చాలా ఇబ్బందులు పడుకుంటూ, అధికారులే పట్టించుకోనప్పుడు ఇలాగే బురద ఉంటుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. మానుకోట మున్సిపాలిటీ నందు రోడ్ల వెంబడి మిషన్ భగీరథ పైపులు పగిలి నీళ్లు వృధాగా పోతున్న కానీ పట్టించుకోని అధికారులు, ఈ మధ్యకాలంలో గుముడూరు పరిధిలో మూడు చోట్ల లీకేజీ అయినా వారాలు అవుతున్న పట్టిస్తూనే నాధుడే లేరు. అధికారులు కూడా చూసి చూడనట్టుగా చూసి వెళ్ళిపోతున్నారు కానీ, ప్రజల సమస్యను మాత్రం శాశ్వతంగా తీర్చలేక పోతున్నారు. ఇక మున్సిపాలిటీ కమిషనర్ నోముల రవీందర్ అయితే ఆయనకు ఎలాంటి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తుంటారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ

**సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్.**

**పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు.**

ఏటూరునాగారం(ములుగు) **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల జిల్లాకలెక్టర్లు ,అదనపు కలెక్టర్లు తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ఏ కమిషనర్. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రాజన్న,సిరిసిల్ల ,జగిత్యాల ,జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ , పెద్దపల్లి ఆసిఫాబాద్ నారాయణపేట, ములుగు,ఆదిలాబాద్ ,జనగామ నిర్మల్






,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు.రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంచర్యలుతీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో పెట్టిందని అన్నారు . నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రోత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదాబిల్లుఅందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

**మార్చి 2025 నాటికి ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి.**

ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా ముందస్తుగా దరఖాస్తుల పరిశీలన. 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. రాబోయే 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఎల్ .ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం. రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ప్రక్రియమొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా,ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ




నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ నాలా,చెరువులు హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్య వేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1 శాతం దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోనిగ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన కలెక్టర్ తో మాట్లాడారు. ఇటీవల పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల ఘటనను దృష్టిలో పెట్టుకొని కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలను ఆనుకుని ఉన్న చుట్టుపక్కల ప్రాంతాల్లో అపరిశుభ్రత లేకుండా చూడాలని పాఠశాలల్లో అలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే పల్లెలు, పట్టణాలు అని తేడా లేకుండా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. వర్షాకాలం సీజన్లో కలుషిత నీరు, పారిశుధ్యం లోపించి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆరోగ్య కార్యకర్తలు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఇంటింటికి వెళ్లి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఆదేశించాలని పేర్కొన్నారు. ఆయన వెంట న్యాయవాది రాంబాబు తదితరులు ఉన్నారు

## చిన్నగూడూరు మండల కేంద్రంలో న్యాయ అక్షరాస్యత శిబిరంలో పాల్గొన్న

### ప్రజాస్వామ్య సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### ఏం.సరిత జూనియర్ సివిల్ జడ్జ్ తొర్రూరు




మానుకోట జిల్లా/చిన్న గూడూరు**(గౌతమ్ న్యూస్):** నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో 'న్యాయ అక్షరాస్యత శిబిరం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ జడ్జి ఎమ్.సరిత, ఏ.ఓ చిన్నగూడూర్, చిన్నగూడూర్ ఎస్.ఐ ఝాన్సీ పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా నూతన చట్టాలు, రైతు సంక్షేమ పథకాలు లాభాలు, వినియోగదరుల చట్టాలు, మరియు పలు అంశాలు, నకిలీ విత్తనాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ లాంటి అంశాలు ప్రాథమిక స్థాయి చట్టాన్ని తెలుసుకోవడం ద్వారా అన్యాయాలను మరింత సమర్థవంతంగా గుర్తించి సవాలు చేయవచ్చని, అదేవిధంగా, ఒక వ్యక్తి వారి అస్థిరమైన భావోద్వేగాలు మరియు ఇతరులతో విభేదాల కారణంగా విభేదాలలో పాల్గొనడం ద్వారా అతని లేదా ఆమె మనశ్శాంతిని కోల్పోకూడదు. అటువంటి అవకాశం ఉన్న చోట ఇరుపక్షాల మధ్య రాజీ ద్వారా కేసులను పరిష్కరించవచ్చుని, పిటిషనర్లు కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా రాజీమార్గం ద్వారా కేసు పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. వ్యక్తులు తమ తల్లిదండ్రులను గౌరవించాలని, మానవతా విలువలను కాపాడుకోవాలని, ఆస్తి కోసం తల్లిదండ్రులకు దూరం కాకూడదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను అనాథాశ్రమాలకు పంపడం వల్ల భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని గ్రహించాలని, చిన్నతనంలో చేసే చిన్న చిన్న పొరపాట్లు కోలుకోలేని పరిస్థితులకు దారితీస్తాయని, వారి పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ మరియు పలు అంశాలు చర్చించారు.

## సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి

### టౌన్ డీఎస్పీ తిరుపతి రావు




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని గాదెరుక్మరెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో జరిగిన షీటీం, సైబర్, భరోసా ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో టౌన్ డీఎస్పీ తిరుపతి రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సైబర్ నేరగాళ్ల విషయంలో జాగ్రత్తగా వుండాలి అని అదేవిధంగా అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులు సెల్ ఫోన్ ఓ.టి.పి లకు రెస్పాండ్ కావొద్దని బాలికలు వ్యక్తిగత సమస్యలను షీటీం ను సంపాదించని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్స్ రీనాగోపికృష్ణ, రజిత్, మాధవ్, కమ్మగాని కృష్ణమూర్తి, క్రైమ్ బ్రాంచ్ సీఐ వెంకటేశ్వర్లు, షీటీం ఎస్సై సునంద, ఆనందం, అరుణ, సాహిత్య, సుప్రజ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5 నుండి ఆగస్టు 9 వరకు స్వచ్ఛ దానం పచ్చ దానం కార్యక్రమం

### కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని వార్డులలో స్వచ్ఛ దానం పచ్చదానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపినారు



మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆగస్టు 5 నుండి ఆగస్టు 9 వరకు స్వచ్ఛ దానం పచ్చ దానం కార్యక్రమం గురించి ఆర్పి లకు మరియు వార్డు ఆఫీసర్లకు అవగాహన చేసినారు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని వార్డులలో స్వచ్ఛ దానం పచ్చదానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపినారు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపినారు మొక్కల పెంపకాన్ని గృహస్థాయిలో మరియు సమాజ స్థాయిలో చేపట్టాలని తెలిపినారు స్వచ్ఛ దానం పచ్చ దానం కార్యక్రమాన్ని గౌరవ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో అందరినీ భాగస్వాములు చేసి వార్డులలో కార్యక్రమం చేపట్టాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి డి ఈ నాగేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ సోమడి శివ మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్లు ఆర్పీలు పాల్గొన్నారు



## సింగరేణి పరిరక్షణ యాత్ర బహిరంగసభ ను జయప్రదం చేయండి



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు, సింగరేణి పరిరక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరుగుతుందని తెలిపారు, ఆగష్టు 5వ తేదీన కొత్తగూడెం లో జరిగే బహిరంగసభ ను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న లు పాల్గొన్నారు.

## తల్లి పాల వార్షికోత్సవాలు





టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** శనివారం తల్లి పాలువార్షికోత్సవాలుసందర్భంగా పెగల్లపాడు జీపీ లోని పడమటి గూడెం అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న, అక్షర బ్యాసం, గర్భిణీ బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు కేవలం 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా ఇవ్వాలని వాటిలో వ్యాధి నిరోధిక శక్తి ఉంటుందని అదేవిధంగా బిడ్డ పుట్టిన వెంటనే వెచ్చదనం కల్పించవలెను అని సీడీపీఓ ఖమ్మం సెక్టార్ సూపర్వైజర్ బి. నిర్మల అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంతోటి లీలాబాయి, శ్రావణి, సావిత్రి, మంగమ్మ, పాల్గొన్నారు.

## కృష్ణ మాదిగ పోరాట ఫలితనికి దక్కిన అరుదైన గౌరవం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** మందకృష్ణ మాదిగ అన్న గారి పోరాటనికి దక్కిన ఫలితం ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు అని కుండ భానుచందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో ఇదుముడి అనే గ్రామంలో కేవలం 11 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు లక్షలాది మందితో యావత్ భారతదేశం ఎమ్మార్పీఎస్ ఉందని కుండ భానుచందర్ అన్నారు,ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తూ తద్వారా ఎన్నో ఫలితాలను సాధించినటువంటి గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు ఎన్నో ధర్నాలు ఎన్నో పోరాటాలు చేస్తూ అనేక రకాల ఫలితాలను ఈ రోజు ఎమ్మార్పీఎస్ సాధించిందని కుండ భానుచందర్ అన్నారు, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సాధించిన ఫలితాల్లో ఆరోగ్యశ్రీ ఒకటని, అలాగే వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగని అన్నారు, ఆకలికేకల పోరు యాత్ర పేరుతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇవ్వాలని ఉద్యమించడం జరిగింది, ఆ ఫలితంగానే నేడు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని కుండ భానుచందర్ అన్నారు,




తల్లిదండ్రులు లేని పేద అన్నదా పిల్లలందరికీ పెన్షన్ ఇవ్వాలని కూడా మంద కృష్ణమాదిగ అన్నగారు ఉద్యమించడం జరిగింది. ఆ ఫలితంగా ప్రతి ఒక్క అనాధ పిల్లవాడికి 4000 రూపాయలు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగిందని కూడా ఆయన తెలిపారు. భారతదేశంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ముందుగా స్పందించే నాయకుడు ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ అని కూడా ఆయన పొగిడారు. మందకృష్ణ మాదిగ అన్న గారి మీద అక్రమ కేసులు ఎన్ని పెట్టిన అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు మా నాయకుడు మందకృష్ణ మాదిగ అని కూడా ఆయన పొగరు. అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కృష్ణ మాదిగ గారు ఏ పిలుపునిచ్చిన మేమందరము అన్నకు అండగా ఉండి ఎన్నో ఉద్యమాలు రాస్తారోకోలు చేశామని కూడా ఆయన తెలిపారు. ఈరోజు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం చాలా సంతోషమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెవుల సంజీవకుమార్ మృతి చాలా బాధాకరం



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సహాయకుల అధ్యక్షులు చెవుల సంజీవ కుమార్ ఆకస్మిక మృతికి టేకులపల్లి మండల ఉపాధి హామీ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఇసి, కంప్యూటర్ ఆపరేటర్ లు, టిఏలు. కంప్యూటర్ ఆపరేటర్లు అరుణ, సురేష్, సాంకేతిక సహాయకులు భీముడు, సురేష్ , చాంద్మల్, కళింగి శ్రీనివాస్, ధనలక్ష్మి, రమణమ్మ, స్వప్న, ఈశ్వరి, అటెండర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కు సన్మానం



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోగుల సురేష్ ను ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, బట్టి యువసేన ప్రెసిడెంట్ ఆఫ్ తెలంగాణ దంతోజు నవీన్ కుమార్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుల రుణమాఫీ విషయంలో పెట్టిన కండిషన్లను వెంటనే ఉప సంహరించుకోవాలి సేవాలాల్ సేన

### జిల్లా కో-కన్వీనర్ మాలోతు శివ నాయక్




టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ నందు ఇటీవలే ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీఈవో మాత్రం అన్ని మండలాల్లో ఉన్న డీసీసీబీ సీఈఓ లకు మాత్రం కండిషన్ తో కూడుకున్న నిబంధనలు పెట్టి ఒకపక్క రైతులకు, ఒకపక్క బ్యాంక్ అధికారులకు ఇబ్బందులు పెట్టె కండిషన్లను జారీ చేశారు. దానివల్ల అధికారులు ఈ పత్రాలు ఆ పత్రాలు అని చెప్పి పలుమార్లు రైతులను ఇబ్బంది పెడతా ఉన్నారు కాబట్టి ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల విషయంలో ఆలోచించి రైతులని ఇబ్బంది పెట్టకుండా చూడాలని అధికారులను సూచించాలని. కొంతమంది అధికారులు పోడుపట్టాలకు, అసైన్మెంట్ పట్టాలకు, జంగ్ సిపాయి పట్టాలకు రెండు బ్యాంకులో రుణాలు ఉంటే రుణమాఫీ కావు అని చెప్పేసి రైతులను భయపెడుతున్నారు. కాబట్టి రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీని ఇవ్వాలని లేనిపక్షంలో అన్ని డిసిసిబి కేంద్రాలను ముట్టడిస్తామని హెచ్చరిక జారిచేశారు, రైతుల విషయంలో ఇబ్బందులు పెట్టకుండా చూడాలని ధారావత్ కృష్ణ నాయక్ బాలాజీ నాయక్ ధర సేవాలాల్ సేన, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసీ రైతుసేన సంఘనాయకులుధరావతు కృష్ణనాయక్ బాలాజీనాయక్ రాజునాయక్ అన్నారు.

## బదిలీపై వెళ్తున్న పిఆర్టీయూ జిల్లా నాయకులు భూక్యా రాంజీ కి ఘనంగా సన్మానం, వీడ్కోలు సమావేశం నిర్వహించిన

### ఎమ్ఈఓ భూక్య పోల్ చంద్ నాయక్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** ఎంపీపీ ఎస్ వేల్పుల సత్య నగర్ పాఠశాలల్లో పనిచేసి వేరే పాఠశాలలో బదిలీల్లో వెళ్తున్న బదిలీపై వెళ్తున్న పిఆర్టీయూ జిల్లా నాయకులు భూక్యా రాంజీ, శివలక్ష్మి ఎంపీపీ ఎస్ కొమ్ముగూడెం ఆమ్లెట్ ఆఫ్ బ్రాహ్మణపల్లి లను నిజంగా సన్మానించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశంలో ఎల్.ఎఫ్.ఎల్ ఎంపీపీ వి.ఎస్ నగర్ ఎస్ రాణి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్ఈఓ భూక్య పోల్ చంద్ నాయక్ పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టీయూ జిల్లా నాయకులు భూక్యా రాంజీ నాయక్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా మీతో పని చేయడం చాలా ఆనందం వేసింది. కానీ బదిలీపై వెళ్తున్న సందర్భంగా చాలా బాధగా ఉంది. విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ సన్మాన కార్యక్రమంలో గర్ల్స్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, సెక్రెటరీ హోలియా నాయక్, హనుమంతుని గండ పాఠశాలలో పనిచేస్తున్న బాలాజీ నాయక్, భూక్య రామోజీ నాయక్ ఎంపీపీ ఎస్ సోమ్లా తండా ఆమ్లెట్ ఆఫ్ రెడ్డాల, శివలక్ష్మి ఎంపీపీ ఎస్ కొమ్ముగూడెం ఆమ్లెట్ ఆఫ్ బ్రాహ్మణపల్లి, వేల్పుల సత్యం నగర్ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామం లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు





నందిగామ **(గౌతమ్ న్యూస్):** ఎన్టీఆర్. జిల్లా పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామం లో ఐ.సి.డి.యస్. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్.జి. ఉమాదేవి మరియు సి.డి.పి.ఓ. లక్ష్మి భార్గవి వారి ఆదేశాలతో కె. ఉషారాణి గ్రేడ్ – 1 సూపర్వైజర్ వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి పాల మీద అవగాహన కల్పించి తప్పనిసరిగా పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టాలని,6 నెలలు కేవలం తల్లి పాలు పట్టాలని సూపర్వైజర్ ఉషారాణి వారు వివరించారు . ఎం.ఎల్.హెచ్.పి. సౌజన్య తల్లి పాల వలన తల్లికి, బిడ్డలకు కలిగే లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ మహిళల కు పోషకాహారలోపం తలెత్తకుండా సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారం బ్యాగుల (న్యూట్రిషన్ కిట్స్)ను గర్భిణీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అని సర్పంచ్ మేరీ మరియు శాంతకుమారి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రామ దేవి, మేరీ రాణి, ఝాన్సీ, కుమారి,వైద్య సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు

## కంచికచర్ల మండలం పరిటాల గ్రామం లో నూతన హెర్మోన్ మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య



నందిగామ **(గౌతమ్ న్యూస్):** కంచికచర్ల మండలం పరిటాల గ్రామం నందు దైవ సేవకులు క్రైస్తవ సోదర సోదరీమణులు మరియు ఎన్డీఏ నేతలతో కలిసి నూతన హెర్మోన్ మందిర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం గత 30 సంవత్సరాలుగా మాదిగలు మరియు మాదిగ ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవడానికి రాష్ట్రాలకు పూర్తి అధికారాన్ని ఇవ్వడం జరిగింది. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా అవసరమైతే ప్రస్తుతం ఇచ్చిన ఉద్యోగాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు అవసరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలియజేశారు ఈ నిర్ణయం పట్ల రాష్ట్రంలో ఉన్న మాదిగలు మరియు మాదిగ ఉప కులాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు రమేష్ బర్ల సూరి సుంకే ప్రసాద్ రమేష్ తాండ్ర నర్సయ్య రాకేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ రామ రాజయ్య రాజగోపాల్ లక్ష్మారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సంతోష్ రెడ్డి చరణ్ సింగ్ ఆడెపు రమణ సంజీవ్ సంతోష్ దినేష్ షకీల్ తడగొండ శివ మరియు తదితరులు పాల్గొన్నా

## మాజీ ఎమ్మెల్యే ను దూషించిన వ్యక్తీ అరెస్ట్

మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): మల్లాపూర్ మండలం లోని సిర్పూర్ కు చెందిన మాజీ ఎంపీ టీ సీ రాములు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు లను దూషిస్తూ సంబంధిత వీడియో ను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన దామెర నారాయణరెడ్డి పిర్యాదు మేరకు అతని పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే గ్రూప్ అడ్మిన్ గా ఉన్న మాజీ సర్పంచ్ గోవింద్ నాయక్ కు నోటీసు ఇచ్చాము. అని.సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు

## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన
## బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాలాద్రి



నెల్లికుదురు (గౌతమ్ న్యూస్): నెల్లికుదురు మండలంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి పత్రం ఇచ్చారు ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ అనుకూలంగా తీర్పు ఇచ్చినందుకు బైండ్ల కులాన్ని గతంలో బీ కేటగిరీలో ఉండేది బి మార్చి బైండ్ల కులాన్ని ఎ గా మార్చినట్టు అయితే బైండ్ల కులంలో అక్షరాసులు తక్కువ నిరుపేదలు ఎక్కువ బైండ్ల కులం జనాభా కూడా తక్కువ ఇలాంటప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్లో బిల్ చేయవలసిన అవసరం ఉందని ఎ గా మార్చి తీర్మానం చేస్తే బైండ్ల కులానికి అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందనిస్థానిక ఎమ్మెల్యేకు భూక్య మురళి నాయక్ కు బైండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాలాద్రి వినతిపత్రం ఇచ్చారు

## నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టు ఆరుగురు అరెస్ట్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): జోరుగా నకిలీ నోట్ల చలామణి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్న 6గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారం కు చెందిన సదాల సంజీవ్, జగిత్యాల పట్టణానికి బిట్టుఅలియాస్ శివకుమార్, నిర్మల్ జిల్లాకు చెందిన మగ్గిడి కిషన్, కళకుంట్ల గంగారం, బొంగురాల పుల్లయ్య, మునిమేకల అశోక్ లను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి దాదాపు 7 లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్ఫోన్లు, ఐదువేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గత సంవత్సర కాలంగా వీరు ఇద్దరు చొప్పున ఒక ముఠాగా ఏర్పడి హైదరాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో కొందరి వద్ద 10 లక్షల వరకు డబ్బులు లాక్కొని పరార్ అయినట్లు చెప్పారు. ఈ నెల ఒకటిన గురువారం స్థానిక పెద్దగుండు వద్ద దాబా యజమాని రాజేందర్ వద్ద లక్ష లాక్కొని పారిపోగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ చిరంజీవి, రాజు లు కేసు దర్యాప్తు మొదలుపెట్టారన్నారు. దర్యాప్తులో భాగంగా వెంకట్రావుపేట్ వీరేంద్ర ధాబాలో వీరి ఆరుగురిని గుర్తించి అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించామని డిఎస్పీ తెలిపారు. నకిలీ నోట్ల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ చిరంజీవి, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బందిని డిఎస్పి ఉమామహేశ్వర రావు అభినందించారు

## కలసి ఉంటే కలదు సుఖం

### స్నేహ మండలి ట్రస్టు ఆధ్వర్యంలో రోడ్డు మర్మత్తు స్నేహమండలి ట్రస్టు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 23వార్డు కాలనిలోని రోడ్లు బురదమయం అనే కథనానికి స్పందించిన స్నేహమండలి ట్రస్టు వారు కాలనీ ప్రజలు తమ రోడ్డుని తామే బాగుచేసుకోవాలని ఆలోచనతో జర్నలిస్ట్ కాలనీ ప్రజల సహకారంతో బాగుచేసుకొన్నామని ట్రస్టు సభ్యులు అన్నారు. కలసి ఉంటే కలదు సుఖం అనే సామెతతో ముందుకు పోవాలని అన్నారు. పాదాచరులు బురద రోడ్ల వల్ల నడవలేక ఇబ్బందులు పడ్డమని ఇప్పుడు ఆ ఇబ్బంది తొలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ మండలి ట్రస్ట్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీను, ఉపాధ్యక్షులు అలవాలా వెంకన్న, గౌరవ అధ్యక్షులు గుగులోత్ మోతిలాల్, దేశగాని వెంకన్న, ట్రస్టు ప్రధాన కార్యదర్శి నూకల శ్రీను, సహాయ కార్యదర్శి బుద్ధా శ్రీనివాస్, గౌరవ సలహాదారు గుగులోత్ రాము, కోశాధికారి అలవాలా చందు, ఎండీ.రహీం తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం కొమురం భీం,
## స్వామి వివేకానంద గార్ల విగ్రహావిష్కరణ

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆగష్టు నెల 6వ తేదీన మహబూబాబాద్ పట్టణంలో కొమురం భీం, స్వామి వివేకానంద గార్ల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్ - డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, సత్యవతి రాథోడ్ ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు హాజరు కానున్నారని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న కొమురం భీం, స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటు పనులను చైర్మన్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన బుజ్జి వెంకన్న, 28వ వార్డు కౌన్సిలర్ గోగుల అనురాధ రాజు, %రాజు% సురేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, వర్క్ ఇన్స్పెక్టర్, టౌన్ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం శనివారం వీరభవన్ స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిందన్నారు. గత మున్సిపల్ చట్టాన్ని మార్చేసి కొత్త మున్సిపల్ చట్టం 2019 ని తీసుకువచ్చి మున్సిపల్ పాలకవర్గ హక్కులను హరించే విధంగా చేసిందన్నారు, ప్రగతి భవన్ కలెక్టర్ల భవన్ ల గుప్పిట్లో ఉంచుకునే విధంగా మున్సిపాలిటీ హక్కులు ను నిధులను, విధులను అన్నింటిని కెసిఆర్ తన గుప్పెట్లో పెట్టుకొని పరిపాలన కొనసాగించాడన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల హక్కులను కాలరాస్తూ గత 10 ఏళ్ల పాలన అంతా అభివృద్ధి శూన్యం తో నడిచిందన్నారు. ఎన్నికల ముందు 50 కోట్లు నిధులు ఇస్తామని కాగితాలు ఇచ్చి నిధులు ఇవ్వలేదన్నారు. మానుకోట జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉందన్నారు. ముఖ్యంగా మానుకోట మున్సిపాలిటీకి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది గుండు సున్నా అని, నాటి ప్రజా ప్రతినిధులు ఎంపీ లు, ఎమ్మెల్యేలు మున్సిపాలిటీలకు నిధులు తేవడంలో విఫలమై ఓడిపోయారన్నారు. మానుకోట మున్సిపాలిటీ 36 వార్డుల్లో అభివృద్ధి లేదని అంతర్గత సిసి రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీలు లేక ప్రజలు విలీన గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న కాలంలో మున్సిపాలిటీ నెలకొన్న సమస్యలపై సిపిఐ ఉద్యమిస్తుందన్నారు. కేరళ వరదల బాధితుల్ని ఆదుకోవాలని మానుకోట జిల్లా ప్రజలందరూ పార్టీ శ్రేణులు మరియు అన్ని వర్గాల ప్రజలు చేయూతనందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, వంకాయలపాటి చిరంజీవి, నాగేల్లి యాకమ్మ, తోట రాజకుమారి, ఎర్రోజు పద్మ, గాదం శ్యాంప్రసాద్, కీసర ప్రవీణ్ రెడ్డి, కూరాకుల పాల్, నాంచారి దాసు, విజయ, మంద శ్రీను, సునావతు బాలు, మైస శ్రీనివాస్ సింగ్, శ్రీనివాస్, ఉప్పలయ్య, లాలు, మల్లికార్జున్, బోళ్ల భద్రయ్య, మల్లయ్య, గొల్ల గోపి, కిషోర్, రాము, శంకర్, దిడ్డి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల సీనియర్ నాయకులు కృష్ణారావు ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బేతాని సంరక్షణ అనాధ ఆశ్రమం లొ టిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామం సీనియర్ నాయకుడు కృష్ణారావు బర్త్డే సందర్భంగా



పర్యావరణ పరిరక్షణ నిమిత్తం గ్రామ రోడ్డు కు ఇరువైపులా మరియు ప్రాథమిక పాఠశాల ప్రాంగణం లో పండ్ల చెట్లు నాటడం జరిగింది. ఇలాంటి కార్యక్రమంలు భవిష్యత్తు లో కూడా చేయాలనీ ఈ రోజు నిర్ణయంచుకున్నాను ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పాల్గొని అంగన్వాడి పిల్లలకు ఆట వస్తువుల కోసం పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం మగ్దుమ్ పూర్ లో



బేతాని సంరక్షణ అనాధ ఆశ్రమం లొ టిఆర్ఎస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, ముఖ్య కార్యకర్తలు,, మాజీ సర్పంచ్ బాబు రావ్, సురేందర్ రెడ్డి,నిరుడి కృష్ణ, గుండు వేణు కుమార్, బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్, భాస్కర్ నాయక్, ధర్మేందర్ రెడ్డి,చాకలి గోపాల్, చాకలి కుమార్, పాల్గొనడం జరిగింది



### రాష్ట్రంలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఅవుట్

# ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ మార్చి 2025 నాటికి పూర్తవ్వాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ మార్చి 2025 నాటికి పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐ.డి.ఓ.సి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న




ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగ వద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్దికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సి.జి.జి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్కూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా, చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1% దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదే శగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి దరఖాస్తులు త్వరగా పరీక్షించడానికి బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీనేజీ అమ్మాయిలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆడపిల్లలకు అండగా చట్టం సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆడపిల్లలకు చట్టం ఎప్పుడు తోడుగా అండగా ఉంటుందని, చట్టపరంగా ఎలాంటి న్యాయసహాయం కావాలన్నా న్యాయ సేవాధికార సంస్థ తలుపుతట్టవచ్చని, టీనేజీ అమ్మాయిలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాట్సప్ ఫేస్బుక్ వంటి వాటిని ఉపయోగించేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, శనివారం మానుకోట జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ జూనియర్, సెకండరీ పాఠశాల బాలికల వసతి గృహంలో జరిగిన న్యాయచైతన్య సదస్సును ఉద్దేశించి సీనియర్ సివిల్ జడ్జి,సురేష్ మాట్లాడుతూ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి ప్రసంగిస్తూ ఆడపిల్లలకు నిత్య జీవితంలో అవసరమయ్యే మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు పోక్సో చట్టం, బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మీ సేవ కేంద్రం పనిచేయక పోవడంతో స్తానికులకు ఇబ్బందులు




బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా, బయ్యారంః మండలంలో ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉంచాల్సిన అధికారులు మీ సేవ సెంటర్ మూసి వేయడంతో అటు వైపు కన్నెత్తి చూడక పోవడంతో వినియోగ దారులకు ఆన్లైన్ సేవలు అందుబాటులో లేవని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని గంధంపల్లి లో మీసేవ సెంటర్, బయ్యారం మండలకేంద్రంలో రెండు మీసేవ సెంటర్ లకు అనుమతులు ఇచ్చారు.వాటిలో బయ్యారం గాంధీ సెంటర్ సమీపంలో మీసేవ కేంద్రం ఐడి నెంబరు 18 గత మూడు నెలలుగా పనిచేయక పోవడంతో విద్యార్థులు ,రైతులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మీ సేవ సెంటర్ యజమాని చింటు ను వివరణ కోరగా నాకు కొన్ని సమస్యల వలన సెంటర్ నడప లేక పోతున్నాను. నా సమస్యలు తీరిన తరువాత మళ్లీ ఓపెన్ చేస్థానని తెలిపారు. దీనిపై మండల సబ్ రిజిస్ట్రార్ బండారు విజయ్ ను ఫోన్ లో వివరణ కోరగా ఈ విషయం నాకు తెలియదని పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

## ఈనెల ఐదు నుంచి కార్మికులకు కాటమయ్య కిట్లు పంపిణీ






నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికుల సంక్షేమం కోసం ఈనెల ఐదు నుంచి కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, ప్రతి నియోజకవర్గానికి 100 మంది చొప్పున ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది, ఇందుకోసం ప్రభుత్వం 65 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్రంలో కలు గీత కార్మికులు ఇప్పటివరకు ప్రమాదాలలో వందలాది మంది కార్మికులు మరణించడం పట్ల ప్రభుత్వ స్పందిస్తూ గీతా కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు నిత్యం చెట్లపై కళ్ళు గీత కార్మికులు ప్రాణాలను పరిస్థితుల్లో పెట్టుకొని పొట్టకూటికోసం ప్రాణాలు గాలికి వదిలిపెడుతున్నారని ఇందుకోసం ప్రభుత్వం ఎంతో సంకల్పంతో ప్రవేశపెట్టిన కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం గీతా కార్మికుల కు చేదోడు వాదోడుగా రక్షణ కవచంగా ప్రాణాల నుంచి కాపాడే విధంగా ఎంతో మేలు చేస్తుందని పలువురు గీత కార్మికులు అంటున్నారు, గతంలో ఏ ప్రభుత్వం చేయని మహా గొప్ప బృహప్ర కార్యక్రమాన్ని గీత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకురావడం విశేషం, దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 6000 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచనం అందజేస్తున్నట్లు తెలిసింది, అంతేకాక గీతా కార్మికుల సంక్షేమం కోసం ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్క గీత కార్మికునికి ప్రభుత్వం వెంటనే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని పలువురు గీత కార్మికుల డిమాండ్ చేస్తున్నారు, కేవలం వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గీత కార్మికుల కోసం ఈత వనాల పెంపకం కోసం ప్రభుత్వం భూములు కేటాయించాలని గత ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి ఈత చెట్ల పెంపకం కోసం కేటాయిస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో అమలు చేయలేదని కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మద్యం షాపుల్లో గీత కార్మికులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, కలు సొసైటీలలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని నిజమైన గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు,

## ప్రభుత్వ పాఠశాలల్లో గంటపాటు స్పోర్ట్స్ పీరియడ్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యా శాఖకు ఆదేశాలిస్తామని శాసన మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామాల్లోని క్రీడాప్రాంగ ణాలను వినియోగంలోకి తెచ్చి, ఆగస్ట్ 15, జనవరి 26న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, నిత్యం గంట స్పోర్ట్స్ పీరియడ్ పెట్టాలని ఎమ్మెల్సీలు ఆయన దృష్టికి తేవడంతో ఈ ప్రకటన చేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 326వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అమెరికాలో ఉద్యోగం చేస్తున్న " సాహితి పుట్టినరోజు సందర్భంగా " భరత్ " సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 326వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఏదో ఒక రిలేషన్ లేని వ్యక్తులు ఉంటారేమోగానీ స్నేహితులు లేని వాళ్లు ఉండరు

## దాసరి మధు శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కృష్ణ కాలనీ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులతో స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా







ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ జీవితంలో ఏదో ఒక రిలేషన్ లేని వ్యక్తులు ఉంటారేమోగానీ, ఫ్రెండ్ లేని వాళ్లు ఉండరు. అందరి జీవితాల్లో కచ్చితంగా స్నేహానికి చోటు ఉంటుంది. బాధను పంచుకునేది, సంతోషాన్ని పెంచేది, సక్సెస్ని సెలబ్రేట్ చేసుకునేది ఫ్రెండ్ మాత్రమే. అందుకే మన జీవితంలో అత్యంత విలువైన బంధాల్లో స్నేహం ఒకటి. లైఫ్‌లో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తోడుగా ఉండేది ఫ్రెండ్ ఒక్కడే. ప్రపంచంలోని కోట్లాది మంది వ్యక్తుల్లో మన ఫ్రెండ్స్ సర్కిల్‌ను ఎంచుకోవడం అనేది జీవితంలో మనం చేసే అత్యంత ముఖ్యమైన పనుల్లో ఒకటి. అందుకే ఇంత గొప్ప ఫ్రెండ్‌షిప్‌ని సెలబ్రేట్ చేసుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకొంటారు. స్నేహితుల దినోత్సవం రోజు మన ఫ్రెండ్స్‌తో పంచుకునే జీవితకాల బంధాన్ని సెలబ్రేట్ చేసుకుంటారు. దీన్ని వివిధ దేశాల్లో వేర్వేరు తేదీల్లో జరుపుకొంటారు. ఇండియాలో ఫ్రెండ్‌షిఫ్ డేను ఆగస్టు నెల మొదటి ఆదివారం నాడు సెలబ్రేట్ చేస్తారు. అంటే భారత్‌లో ఈ సంవత్సరం ఆగస్టు 4న ఈ వేడుకలు జరుపుకోనున్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆలోచన మొదటిసారిగా 1958లో పరాగ్వేలో ప్రతిపాదించారు. తర్వాత ఐక్యరాజ్యసమితి జులై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు స్నేహితుల దినోత్సవం జరుపుకొంటున్నాయి. అయితే ఇండియా, మరికొన్ని దేశాల్లో మాత్రం ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో దీనికి సంబంధించిన ఈవెంట్స్ నిర్వహిస్తారు అనే దాసరి మధు వివరించారు. మా పాఠశాల ఆవరణంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. మా పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణ రావు, పాఠశాల డీన్ నరేష్, లక్ష్మీనారాయణ, పీటి యాకన్న, ఏవో సుధాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## కులాల లెక్కలు తేల్చిన తర్వాతే వర్గీకరణ అమలు చేయండి



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాల జనాభా లెక్కలు తేల్చిన తర్వాతే వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సామాజికంగా మాదిగ వర్గానికి రావాల్సిన హక్కులు అందాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్సీలపై దాడులు జరిగినప్పుడు గొంతెత్తని వారు ఇప్పుడు మా వర్గీకరణ విషయంలో ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారు. విభేదాల కోసమా మాదిగలు, మాలలు ఐక్యంగా రాజకీయాల్లో జనాభా ప్రాతిపదికన ఉమ్మడి వాటా తీసుకోవాలి' అని ఆయన సూచించారు.

## అమరావతిలో ఐఐటీ బృందాలకు వరద కష్టాలు



గుంటూరు: అమరావతిలో ఐఐటీ బృందాలకు వరద కష్టాలు ఎదుర్యయాయి. అమరావతి రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఐఐటీ హైదరాబాద్, మద్రాస్ బృందాలు.. నిర్మాణాల నాణ్యతను పరిశీలించాయి. రాజధానిలో వరద చేరడంతో బృందాలు.. పడవలో వెళ్లి పనులు పరిశీలించాయి. ఎస్‌డీఆర్ఎఫ్ సహాయంతో వరద నీటిలో బృందాలు పర్యటించాయి. జీఏడీ టవర్లు, హైకోర్టు పునాదులు, ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనులను బృంద సభ్యులు పరిశీలించారు. వరద నీటిలో ఉన్న జీఏడీ టవర్లు, హైకోర్టు పునాదులను కూడా ఐఐటీ బృందం పడవలో వెళ్లి పరిశీలించింది. వరద నీటిని చూసి షాక్ తిన్న ఐఐటీ బృందం.. చిన్నపాటి వర్షాలకే ఇలా వరద చేరడంపై ఆశ్చర్యపోయింది.

# యువతను చిత్తు చేస్తున్న 'మత్తు'




యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యుఎన్ఒడిసి)–2021 నివేదిక ప్రకారం 2019లో 27.5 కోట్ల మంది మాదకద్రవ్యాలను ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం మరింత వేగంగా పెరుగుతున్నది. గంజాయి అత్యంత విస్తృతంగా వినియోగించే డ్రగ్ అని నేషనల్ క్రైమ్ బ్యూరో (ఎన్‌సిబి) సర్వేలు చెబుతున్నాయి. ఎన్నికల ముందు విశాఖపట్నం పోర్టులో సుమారు రూ.50 వేల కోట్ల విలువ చేసే 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ పట్టుబడింది. ఈ మాదకద్రవ్యాల కంటైనర్ వెనుక వున్నది మీరంటే మీరని అధికార ప్రతిపక్షాలు నాడు ఒకరి మీద ఒకరు విరుచుకు పడ్డాయి. ఈ కంటైనర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలైన పురంధేశ్వరి బంధువులకు సంబంధించిన కంపెనీ నుండి ఆర్డర్ చేయబడిందని ఆరోపణలు వచ్చాయి. ఇంత జరిగిన తరువాత ఎన్నికల అనంతరం దీని గురించి ఎవరూ ప్రస్తావించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి అక్రమ రవాణా విచ్చలవిడిగా పెరుగుతుందని సర్వేలే చెబుతున్నాయి. ఎన్‌సిబి నివేదిక ప్రకారం ఒక సంవత్సరంలో పట్టుబడ్డ మొత్తం గంజాయి 7,49,761 కేజీలు కాగా ఆంధ్రప్రదేశ్‌లో పట్టుబడ్డది 2,00,888 కేజీలు. అంటే మొత్తం గంజాయిలో 26 శాతం ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడింది. అంటే దానర్థం ఎక్కువ గంజాయి అక్రమ రవాణా మన రాష్ట్రంలో జరుగుతుందనేది వాస్తవం. ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా గంజాయి సాగు జరుగుతుంది. ఎందుకంటే అక్కడ ఉన్న అటవీ ప్రాంతం ఈ సాగుకు భౌగోళికంగా సహకరస్తుంది. స్థానిక ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అండదండలు లేకుండా గంజాయి సాగు చెయ్యడం, అక్రమ రవాణా సాధ్యం కాదు. గంజాయి సాగుతోబాటుగా వినియోగించే వారి సంఖ్య (ముఖ్యంగా 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్కుల సంఖ్య) పెరుగుతున్నది. చాలా చోట్ల స్కూల్ పిల్లల చేతుల్లోకి కూడా గంజాయి వచ్చి చేరుతున్నదంటే ఈ మహమ్మారి ఎంతలా విస్తరించిందో అర్థం అవుతుంది. ఈ మాదకద్రవ్యాల పంపిణీలో సోషల్ మీడియా నేడు కీలక పాత్ర పోషిస్తున్నది. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ వినియేగించేవారు కేవలం సరుకు కొనేవారిగానే కాక దాన్ని విస్తరించేవారిగా కూడా ఉంటారు. నూతన ఆర్థిక ఆవిష్కరణలు, మొబైల్ చెల్లింపులు, డిజిటల్ కరెన్సీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఈ విస్తరణకు తోడైంది. మారు మూల ప్రాంతాలకు కూడా జొమోటాలో ఫుడ్ మాదిరిగా గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాలను మన చేతుల్లోకి తెచ్చి చేరుస్తున్నది. సాధారణంగా ఏ వ్యాపారస్తుడైనా ఒక సరుకును అమ్మాలనుకుంటున్నప్పుడు మొట్టమొదట ఆ సరుకుని అందరికీ అలవాటు చేస్తాడు. ఈస్టిండియా కంపెనీ వాడు టీ అమ్మడం కోసం మొదట భారత దేశ ప్రజలకు టీ అలవాటు చేశాడు. అంబానీ జియో అలవాటు చేశాడు. మిగిలిన నెట్‌వర్క్‌లు అన్నీ కుదేలైపోయి నేడు దేశంలో ఎక్కువ మంది దాన్నే వాడుతున్నారు. అలాగే డ్రగ్ యజమానులు ప్రభుత్వ అండదండలతో డ్రగ్స్‌ని విచ్చలవిడిగా విస్తరింపజేస్తున్నారు. చివరికి అది ఒక వ్యసనంగా మారుతున్నది. కార్పోరేట్ విద్య, పెరుగుతున్న నిరుద్యోగం, ప్రతి అనుభూతిని ఆస్వాదించాలనే కుతూహలం విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిసవడానికి దోహదపడుతున్నాయి. కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా అనేక రకాల కోచింగ్‌ల పేరుతో చదివించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యి దాని నుండి బయట పడటానికి గంజాయి తీసుకోవడం, సిగిరెట్లు ఎక్కువగా తాగడం చేస్తున్నారు. ఇలా ప్రతి రోజూ చెయ్యడంతో అది వ్యసనంగా మారుతున్నది. ఇంజనీరింగ్ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పబ్ కల్చర్‌కు అలవాటు పడుతూ గంజాయి తీసుకుంటున్నారు. లక్షలు ఖర్చు పెట్టి చదివిన తరువాత ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిపోవడంతో ఒకవైపు తల్లిదండ్రుల నుండి మరోవైపు సమాజం నుండి ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక డ్రగ్స్‌కు అలవాటు పడ్డవారు దీనిని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. ఒకటి–తను వినియోగించుకోవడానికి. రెండు–డబ్బులు సంపాదించడానికి. ఎక్కువ మంది నిరుద్యోగులు ఈ మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భాగస్వామ్యం అవుతూ పెడదారి పడుతున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను వ్యవస్థీకృతం చెయ్యడం వలన హింస పెరుగుతున్నది. రాష్ట్రంలో జరిగిన అధిక నేరాలు, హత్యలు డ్రగ్స్ మత్తులో ఉన్నప్పుడు చేసినవే. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు సరైన సమయంలో డబ్బులు లేకపోవడంతో దొంగతనాలకు, హత్యలకు పాల్పడుతున్న ఘటనలున్నాయి. దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే మద్యం లేకుండా చేస్తామని చెప్పి నేడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నది. దాన్ని రాజకీయ, ఆర్థిక అవసరాలకు ఉపయోగించుకుంటున్నది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పెంచిపోషిస్తుంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అనేది రాజకీయ, ఆర్థిక, సామాజిక, భద్రత ఇలా అన్నింటితో ముడిపడి ఉంటుంది. కాబట్టి దీన్ని అరికట్టాలంటే మాదకద్రవ్యాలకు సంబంధించిన సాగు, ఉత్పత్తి, తయారీ, రవాణా, పంపిణీ, అమ్మకం ఇలా అన్ని దశలను పరిష్కరించాలి. పోర్టులు, రైల్వేలు, ఎయిర్‌లైన్స్ వంటి రవాణా వ్యవస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడం వలన ఇది మరింత కష్టం అవుతుంది. దీనికి ఉన్న ఏకైక మార్గం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం. లేకుంటే రాష్ట్రంలో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువకుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది.

# 'మినిమమ్' బ్యాలెన్స్..!



కనీస నిల్వలు పాటించని సేవింగ్స్ అకౌంట్ ఖాతాదారుల నుండి బ్యాంక్‌లు జరిమానా పేరుతో భారీగా సొమ్ము వసూలు చేయడం దారుణం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మినహా పదకొండు ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023–24 ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించడంలో విఫలమైనందుకు ఖాతాదారుల నుండి రూ.2,331 కోట్లు వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటుకు నివేదించింది. అంతకు ముందు ఏడాది అంటే 2022–23లో రూ. 1,855 కోట్లు పిండుకోగా ఇప్పుడు 25.63 శాతం అదనంగా ఈ బ్యాంకులు గుంజుకున్నాయన్నమాట. గత మూడేళ్లలో కనీస నిల్వను నిర్వహించనందుకు ఖాతాదారుల నుండి రూ.5,614 కోట్లు వసూలు చేశాయి. ఈ విధంగా ఖాతాదారుల నుండి జరిమానా పేరిట డబ్బు అప్పనంగా కొట్టేయడం బ్యాంకులకు తగని పని. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలను ఉదారంగా మాఫీ చేస్తున్న బ్యాంకులు సామాన్యుల నుండి ఇలా గోళ్లూడగొట్టి వసూలు చేయడం అమానుషం. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ మాత్రం 2019–20 నుంచి కనీస బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయని ఖాతాదారులపై జరిమానా విధించడాన్ని నిలిపివేయడం కొంత ఊరట కలిగించే విషయం. ప్రభుత్వ రంగ బ్యాంకుల సంగతిలా వుంటే రకరకాల రూపాల్లో జనం సొమ్ము కొల్లగొట్టే ప్రయివేటు బ్యాంకులు తమ ఖాతాల్లో కనీస నిల్వలు ఉంచడంలో విఫలమైతే ఖాతాదారుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నాయి. ఆ విధంగా బ్యాంకులు సేవింగ్స్ ఖాతాదారుల నుండి ఈ రూపంలో సొమ్ము లూటీ చేయడం అమానుషం. బ్యాంకుల్లో సేవింగ్స్ ఖాతా తెరిచేది పేదలు, సామాన్య మధ్యతరగతి వారేనని వేరుగా చెప్పనక్కరలేదు. అంతే కాదు! వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు, రాయితీలు పొందడానికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అంటూ జనం చేత వాటిని తెరిపించేది ప్రభుత్వ అధికారులు లేదా వాటి ప్రమోటర్లే కదా! నరేంద్ర మోడీ తొలిసారి ప్రధాని అయిన సందర్భంలో విదేశాల్లోని నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని సాగించిన భారీ ప్రచారాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఈ పాపంలో పాలకుల పాత్ర ఎంతుందో విదితమవుతుంది. ఆనాటి జన్‌ధన్ ఖాతాల హడావుడి కూడా ఎవరూ మర్చిపోలేరు. ఒకవైపున సర్కారువారే ఖాతాలు తెరిపించి వాటికి అనుసంధానంగా ఇన్సూరెన్స్ కూడా జత చేసి ఆ ప్రీమియంను ఖాతాదారుల నుండి వసూలు చేసిన విషయం చాలా మందికి అసలు తెలియనే తెలియదు. ఈ రూపంలో ఏటా ప్రీమియం కత్తిరింపు జరిగి కనీస నిల్వ తరిగిపోయిన ఖాతాదారులు కోకొల్లలు. ఇది కూడా బ్యాంకులు చేస్తున్న మరోవిధమైన లూటీయే కదా! పొదుపు ఖాతా నిర్వహణకు ఆ యా బ్యాంకులకు ఓవర్‌హెడ్స్ రూపంలో కొంత ఖర్చయ్యేమాట నిజమేకానీ వారు జరిమానా పేరిట గుంజుతున్నంత మొత్తమైతే అవ్వదన్నది నిర్వివాదాంశం. అన్నిటి ధరలు విపరీతంగా పెరిగిపోతుండగా మరోవైపున ప్రజల ఆదాయాలు తరిగిపోతున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ధరలు, నిరుద్యోగం అన్న రెండు ప్రధానాంశాలే ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ప్రభావితం చేశాయని పలు సర్వేలు నిగ్గు తేల్చాయి. ఇటువంటి నేపథ్యంలో ప్రజలు బ్యాంకుల్లో పొదుపు చేయడం అనేది ఓ మిలియన్ డాలర్ల ప్రశ్న లాంటిది. ఏడాదికేడాది ప్రజల పొదుపు తరిగిపోతున్నదని కేంద్ర గణాంకాల సంస్థ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన కలిగించి, ఆసక్తి పెంచడం బ్యాంకులు, అంతకు మించి ప్రభుత్వమూ చేపట్టవలసి వుంది. ఆ పని మానేసి కనీస ఖాతా నిల్వ లేదనో ఇంకో పేరుతోనో ప్రజలపై భారాలు వేస్తూ పోతే అసలు బ్యాంకు గడపనెక్కడానికే జనం భయపడే స్థితి దాపురించే ప్రమాదముంది. 2008లో ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం భారతదేశాన్ని అంతలా దెబ్బ తీయకపోవడానికి మన బ్యాంకింగ్ రంగమూ, ద్రవ్య నిర్వహణా వ్యవస్థల పటిష్టత ఒక ముఖ్య కారణమని విశ్లేషకులు నిర్ధారించారు. మన బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా పటిష్టపరుచుకోవాలి. ఇంకా ఎక్కువ మందిని వాటి పరిధిలోకి తేవడం ఎంతో అవసరం. ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెంచేందుకు తగు ప్రోత్సాహకాలివ్వాలి తప్ప బ్యాంకులు రకరకాల పేర్లతో జరిమానాలు విధించడం ఇప్పటికైనా మానుకోవాలి.

# బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయండి.. మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆదేశాలు



నల్గొండ జిల్లా: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీరు సంచలనంగా మారింది. బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేకుండా ఆఫీస్‌ను నిర్మించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి.. తాను గతంలోనే అధికారులకు ఈ విషయంపై ఆదేశాలిచ్చాను కదా వ్యాఖ్యానించారు. ''నేను అమెరికాకు వెళ్తున్నా.. ఆగస్టు 11న తిరిగి వస్తాను.. వచ్చేలోపు అనుమతి లేని ఆ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలి.. లేకపోతే అధికారులపై యాక్షన్ తీసుకుంటా అంటూ హుకుం జారీ చేశారు. మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి.

## అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు



అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటినీ పరిష్కరించడమే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణం అయినా అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ కారణంగా ప్రతీ మండలంలోనూ ఓ భూ కుంభకోణం వెలుగు చూస్తోందని వెల్లడించారు. కొన్ని రికార్డులను కూడా తారు మారు చేశారని ఆరోపించారు చంద్రబాబు. రీ సర్వే అస్తవ్యస్థంగా జరగడం వల్లనే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతీ జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అన్నారు. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతామని తెలిపారు సీఎం చంద్రబాబు. రెవెన్యూ శాఖలను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారిగా విభజించి పరిష్కరిస్తామని తెలిపారు.

## ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి ఆర్థికవేత్తల సదస్సులో ప్రధాని మోదీ



ఢిల్లీ: ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి చేస్తోందని.. మన దేశంలో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం ఢిల్లీలోని అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో 75 దేశాల ప్రతినిధులు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చహాన్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నట్టు ప్రధాని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక విధానానికి వ్యవసాయమే కేంద్రం అని మిల్లెట్‌లు, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో సుస్థిర వ్యవసాయంపై పెద్దఎత్తున దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వం కొత్త వాతావరణాన్ని తట్టుకోగల వెయ్యి 900 రకాల పంటలను అందించిందని చెప్పారు. భారతదేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తోందని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద, ఒక్క క్లిక్‌తో పది కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేస్తున్నామని ప్రధాని వివరించారు.ఁ

## మోహన్ లాల్ నిజంగానే రియల్ హీరో.. ఏం చేశారో తెలిస్తే మీరూ ఇదే అంటారు..!



హీరో అంటే సినిమాల్లో కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తారు. అలాంటిది నిజ జీవితంలో రియల్ హీరో అనిపించుకున్నారు కేరళ నటుడు మోహన్‌లాల్. ప్రస్తుతం సోషల్ మీడియాలో మోహన్‌లాల్‌పై ఇలాంటి ప్రశసంలే కురుస్తున్నాయి. ఇంతకీ ఆయన ఏం చేశారనేగా మీ సందేహం. అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. ఇలటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వయనాడ్‌లో వరద బీభత్సం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ప్రకృతి వైపరీత్యాన్ని కొండ చెరియలు విరిగిపడ్డాయి, ఇళ్లు, చెట్లు నేల మట్టాయి. వేలాది మంది సర్వస్వం కోల్పోయారు. దీంతో వీరిని అండగా నిలిచేందుకు ఆర్మీ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆర్మీతో కలిసి రెస్క్యూ ఆపరేషన్‌లో భాగమయ్యారు హీరో మోహన్‌లాల్. స్వయంగా గ్రౌండ్‌లోకి దిగి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇప్పటికే సీఎం సహాయ నిధికి రూ. 25 లక్షల విరాళం అందించిన మోహన్‌లాల్, తాజాగా స్వయంగా రంగంలోకి దిగారు. కోజికోడ్ నుంచి రోడ్డుమార్గంలో వయనాడ్‌కి వచ్చిన మోహన్‌లాల్ ఆర్మీ బేస్ క్యాంప్‌లో సైనికులను కలిశారు. ఆ తర్వాత ఆర్మీతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాత్కాలిక బ్రిడ్జ్‌ల నిర్మాణం, బాధితులకు సహాయం చేయడంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ.. దేశంలో జరిగిన ఘోర విపత్తుల్లో వయనాడ్ విధ్వంసం ఒకటన్నారు. సంఘటన స్థలానికి వచ్చి చూస్తే ఏ స్థాయిలో నష్టం జరిగిందో అర్థమైందన్నారు. మోహన్ లాల్ స్వయంగా రంగంలోకి దిగి వరదా బాధితులకు అండగా నిలవడంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిజంగానే మోహన్ లాల్ రియల్ హీరో అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

## కోల్‌కతా ఎయిర్‌పోర్టును ముంచెత్తిన వరదలు.. నీళ్లలో విమానాలు



కోల్‌కతాను భారీ వరదలు ముంచెత్తాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ఎయిర్‌పోర్టులోకి నీళ్లు ప్రవేశించాయి. దీంతో భారీ ఎత్తున విమానాశ్రయంలో నీళ్లు నిలిచిపోయాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్పపీడనం కారణంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ విమానాశ్రయాన్ని వరద ముంచెత్తింది. ఎయిర్‌పోర్టులో నీళ్లు నిలిచినా కూడా విమాన సర్వీసులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫుటేజీలో రన్‌వే,టాక్సీవేలు రెండూ జలమయమయ్యాయి. కోల్‌కతా దాని పరిసర ప్రాంతాలైన హౌరా, సాల్ట్ లేక్ మరియు బరాక్‌పూర్‌లో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. అల్పపీడనం కాస్తా తీవ్ర అల్పపీడనంగా మారింది. వాతావరణ శాఖ రిపోర్టు ప్రకారం.. ఈ అల్పపీడనం ప్రస్తుతం బీహార్.. ఉత్తరప్రదేశ్ వైపు వెళ్తోంది. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ జిల్లాలపై ఈ ప్రభావం కనిపించనుంది. దీంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హౌరా, పశ్చిమ్ బర్ధమాన్, బీర్భూమ్, పుర్బా బర్ధమాన్, హుగ్లీ, నదియా, ఉత్తర, దక్షిణ 24 పరగణాలతో సహా దక్షిణాది జిల్లాల్లో రానున్న 12 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోల్‌కతాలోని కొన్ని ప్రాంతాల్లో చీలమండల లోతు నీరు ఉంది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ శుక్రవారం కోల్‌కతాలో గరిష్ట ఉష్ణోగ్రత 30.1 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఇది సాధారణ ఉష్ణోగ్రత కంటే 2.4 డిగ్రీలు తక్కువగా నమోదైంది. అత్యల్ప ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సాధారణ స్థాయి కంటే 0.6 డిగ్రీలు తక్కువగా నమోదైంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు హెచ్చరికలు జారీ చేసింది. కోల్‌కతా సహా పశ్చిమ బెంగాల్‌లోని గంగానది జిల్లాల్లో 11 సెంటీమీటర్ల వరకు భారీ వర్షం కురుస్తుందని 'ఎల్లో' అలర్ట్ ప్రకటించింది. పురూలియా, ముర్షిదాబాద్, మాల్దా, కూచ్‌బెహార్, జల్‌పైగురి, డార్జిలింగ్, కాలింపాంగ్ జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. అలీపుర్‌దూర్ జిల్లా 'రెడ్' అలర్ట్‌ను ప్రకటించింది. 20 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# పారదర్శకతే సరైన మార్గం




యాదృచ్ఛికమే కావొచ్చుగానీ... జాతీయ స్థాయి పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు వరసపెట్టి లీక్ అవుతున్న తరుణంలోనే ట్రెయినీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ ఎంపిక వ్యవహారం బద్దలై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిగా పనిచేసి నాలుగేళ్ల క్రితం రిటైరైన ప్రీతి సుదాన్‌కు సంస్థ సారథ్యం అప్పగించారు. ఆమె యూపీఎస్సీని చక్కదిద్దుతారన్న నమ్మకం అందరిలోవుంది. సాధారణంగా ప్రశ్నపత్రాల లీక్ ఉదంతాలు చోటుచేసుకున్నప్పుడల్లా యూపీఎస్సీని అందరూ ఉదాహరణగా చూపేవారు. దాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికేవారు. అలాగని యూపీఎస్సీపై అడపా దడపా ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా అంగవైకల్యం ఉన్నట్టు చూపటం, తప్పుడు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దాఖలుచేయటం వంటి మార్గాల్లో అనర్హులు సివిల్ సర్వీసులకు ఎంపికవు తున్నారన్న ఆరోపణలు అధికం. ఫలితాల ప్రకటనలో ఎడతెగని జాప్యం సరేసరి. అయితే వీటికిసంతృప్తికరమైన సంజాయిషీలు రాలేదు. పరీక్ష నిర్వహణ మాటెలావున్నా ధ్రువీకరణ పత్రాల తనిఖీకి ఆ సంస్థ పకడ్బందీ విధానాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో క్రమంలో పొరపాట్లు చోటుచేసుకునే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. వెనువెంటనే ఆరా తీసి సరిదిద్దుకుంటే అవి పునరావృతమయ్యే అవకాశాలు ఉండవు. విమర్శలు, ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ తక్షణం స్పందించే లక్షణం ఉండాలంటే జవాబుదారీతనం, పారదర్శకత తప్పని సరి. అవి లోపించాయన్నదే యూపీఎస్సీపై ప్రధాన ఫిర్యాదు. ఒకపక్క అభ్యర్థులకు నైతిక విలువల గురించి ప్రశ్నపత్రం ఇస్తూ అలాంటి విలువలు సంస్థలో కిందినుంచి పైవరకూ ఉండటంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని గుర్తించకపోతే అంతిమంగా న ష్టం కలిగేది సంస్థకే. పూజ గురించిన వివాదాలు సామాజిక మాధ్యమాల్లో బయటికొచ్చాక ఇప్పటికే సర్వీసులో చేరిన కొందరిపై ఆరోపణలు వెల్లు వెత్తాయి. కాళ్లకు సంబంధించి అంగ వైకల్యం ఉన్నట్టు చూపి ఉద్యోగం పొందారంటూ ఒక అధికారి వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన నిక్షేపంగా ఉండటమేగాక సైక్లింగ్, రన్నింగ్ చేస్తున్నట్టు కనబడుతోంది. ఆయన నిజంగానే అలాంటి తప్పుడు పత్రంతో చేరారా లేక ఆ అధికారిపై బురద జల్లారా అనేది తెలియదు. తక్షణం స్పందించే విధానం రూపొందించుకుంటే తప్పుడు ఆరోపణలు చేసినవారిపై చర్య తీసుకునే వీలుంటుంది. లేదా సంబంధిత అధికారినుంచి సంజాయిషీ కోరే అవ కాశం ఉంటుంది. రెండూ లేకపోతే ఎవరికి తోచినవిధంగా వారు అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది. యూపీఎస్సీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మనోజ్ సోనీ రాజీనామా ఉదంతంలో కూడా సక్రమంగా వ్యవహరించలేదు. నిరుడు మే 16న చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోనీ అయిదేళ్ల కాల వ్యవధికి చాలా చాలా ముందే ఎందుకు తప్పుకున్నారు? చూసేవారికి స్పష్టంగా పూజ ఎంపిక వ్యవహారం తక్షణ కారణంగా కనబడుతుంది. కానీ ఆ సంస్థ అదేం కాదంటోంది. 'వ్యక్తిగత కారణాలే' అని సంజాయిషీ ఇస్తోంది. అటు కేంద్రం సైతం ఏమీ మాట్లాడదు. దీనివల్ల ప్రజల్లో అనుమా నాలు తలెత్తితే... మొత్తంగా అది సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయదా? అభ్యర్థులు తాము బాగా రాసినా అక్కడేదో జరిగిందన్న అపోహలుపడే పరిస్థితి తలెత్తదా అసలు ఇలాంటివి జరుగుతున్నాయన్న నమ్మకాలు బలపడితే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకూ, ఆ తర్వాత ఇంటర్వ్యూలకూ హాజరు కాగలరా? నూతన సారథి ఈ అంశాలపై ఆలోచన చేయాలి. పూజ ఉదంతంలో కోల్పోయిన విశ్వసనీయతను పెంపొందించుకోవటానికి ఏమేం చర్యలు అవసరమన్న పరిశీలన చేయాలి. అభ్యర్థుల మదింపు విషయంలో అనుసరించే విధానాల గురించి... ముఖ్యంగా వారి జవాబుపత్రాల దిద్దుబాటుకూ, ఆ తర్వాత జరిగే ఇంటర్వ్యూలో అభ్యర్థులిచ్చే జవాబుల ద్వారా వారి శక్తియుక్తు లనూ, సామర్థ్యాన్ని నిర్ధారించే పద్ధతులకూ ఎలాంటి ప్రమాణాలు పాటిస్తారో తెలపాలి. చదువుల్లో, సమస్యలను విశ్లేషించే సామర్థ్యంలో మెరికల్లా ఉండటం, సమాజంలో అపరిష్కృతంగా మిగిలిపోతున్న అంశాల విషయంలో ఏదో ఒకటి చేయాలన్న తపన, తాపత్రయంఉండటం, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించటం సివిల్ సర్వీసుల అభ్యర్థులకు అవసరమని చాలా మంది చెబుతారు. నిజానికి ఈ సర్వీసుల్లో పనిచేసేవారి జీతభత్యాలకు అనేక రెట్లు అధికంగా సాఫ్ట్‌వేర్ రంగంలో లేదా వ్యాపారాల్లో మునిగితేలేవారు సంపాదిస్తారు. అందుకే ఎంతో అంకిత భావం ఉండేవారు మాత్రమే ఇటువైపు వస్తారు. కానీ అలాంటివారికి యూపీఎస్సీ ధోరణి నిరాశ కలిగించదా నీతిగా, నిజాయితీగా పాలించటం చేతకాని పాలకుల ఏలుబడిలో పనిచేయాల్సి వచ్చినప్పుడు సర్వీసులో కొత్తగా చేరిన యువ అధికారులు ఎంతో నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అసలు యూపీఎస్సీయే నిర్లక్ష్యం లోనికో, నిర్లిప్తత లోనికో జారుకుంటే ఎవరిని నిందించాలి? పూజా ఖేద్కర్‌కు సంబంధించి ఇంకా దోష నిర్ధారణ జరగలేదు. ప్రస్తుతం ఆమె కేవలం నిందితురాలు మాత్రమే. పునః శిక్షణకు రావాలన్న సూచనను బేఖాతరు చేయటంతో ఇప్పటికే యూపీఎస్సీ ఆమె ఎంపికను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. మరోపక్క పోలీసులూ, యూపీఎస్సీ నియమించిన కమిటీ ఆమె సమర్పించిన ధ్రువీకరణ పత్రాలపై ఆరా తీస్తున్నారు. ఆమె ముందస్తు బెయిల్ దరఖాస్తును న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పరిణామంతో ఆమె దుబాయ్‌కి పరారీ అయ్యారన్న కథనాలు కూడా మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ఉదంతంలోనైనా జరిగిందేమిటో వివరిస్తే, ఇది పునరావృతం కాకుండా తీసుకున్న చర్యలేమిటో చెబితే యూపీఎస్సీపై విశ్వసనీయత పెరుగుతుంది. దాని ప్రతిష్ఠ నిలబడుతుంది.

# ఇజ్రాయిల్ దురాగతం!



హమాస్ ముఖ్య రాజకీయ నేత ఇస్మాయిల్ హనియే హత్యతో ఇజ్రాయిల్ మరోసారి బరితెగించింది. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ అధినేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలిచ్చినట్లు వచ్చిన నిర్ధారణగాని వార్తలు నిజమే అయితే మధ్య ప్రాచ్యంలో పరిణామాలు మరింత విషమించే అవకాశం ఉంది. ఒకే రోజు, బుధవారం నాడు హమాస్, హిజబుల్లా సంస్థల ప్రముఖ నేతలను ఇజ్రాయిల్ దళాలు హత్య చేశాయి. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెషికియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హనియేను రాజధాని టెహరాన్లో హత్యచేశారు. అంతకు కొద్దిగంటల ముందు లెబనాన్ రాజధాని బీరూట్ నగరంలో హిజబుల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుకుర్ను ఇజ్రాయిల్ హత్యచేసింది. ఈ రెండు సంస్థలూ ఇరాన్కు గట్టి మద్దతుదారులే అన్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ ఆక్రమణలోని గోలన్ గుట్టల ప్రాంతంపై అంతకుముందు జరిగిన దాడికి కారణమని ఇజ్రాయిల్ ఆరోపించగా తమకేమీ సంబంధం లేదని హిజబుల్లా ప్రకటించింది. గాజాలో హమాస్ నేతలు, కార్యకర్తల అణచివేత పేరుతో సాగిస్తున్న మారణహోమంలో భాగం, శాంతి చర్చలను దెబ్బతీసే కుట్ర కారణంగానే హనియే హత్య అన్నది స్పష్టం. గతేడాది అక్టోబరు ఏడు నుంచి గాజాలో మారణకాండతో పాటు దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇరాన్, అది మద్దతిస్తున్న సంస్థలను రెచ్చగొట్టి పూర్తి స్థాయి మధ్యప్రాచ్య యుద్ధంలోకి లాగాలన్నది ఇజ్రాయిల్ దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ఎత్తుగడ అన్నది తెలిసిందే. దాని వలలో పడకుండా ఇరాన్ ఇన్ని నెలలుగా సంయమనం పాటిస్తున్నది. ప్రతీకారం తీర్చుకోవాలని బుధవారం నాటి జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఖమేనీ ఆదేశాలిచ్చినట్లుగా అధికారులు అనధికారికంగా చెప్పినట్లుగా గురువారం నాడు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వార్త ఇచ్చింది. మంటను ఎగదోసేందుకు ఇలాంటి వార్తలను ప్రచారం చేయటం తెలిసిందే. ఒకటి మాత్రం స్పష్టం, తమకు ఎదురు లేదని, ఎవరిని కావాలంటే వారిని, ఎక్కడబడితే అక్కడ మట్టుబెట్టే సత్తా తమకుందని ఇజ్రాయిల్ తాజా హత్యల ద్వారా ఆ ప్రాంత, ప్రపంచ దేశాలకు సందేశమిచ్చింది. గత నెల చివరి వారంలో పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న పద్నాలుగు సంస్థలు, పార్టీలు చైనా మధ్యవర్తిత్వంలో ఉమ్మడిగా పోరాడేందుకు, జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు ఒక ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాన్ని అమెరికా, ఇజ్రాయిల్ జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆ ఒప్పందంలో హమాస్, పశ్చిమ గట్టు ప్రాంతంలో అధికారంలో ఉన్న ఫతా పార్టీలు కీలకు భాగస్వాములు. ఈ రెండూ కలవకూడదని కోరుకుంటున్న ఇజ్రాయిల్కు అది శరాఘాతం మాదిరి తగిలింది. ఆ ఉక్రోశంతో టెహరాన్లో హమాస్ నేత హత్యకు పాల్పడి ఉండవచ్చు. దానికి ప్రతిగా యుద్ధం గాకపోయినా ఇజ్రాయిల్ మీద పరిమితదాడులు జరిగే అవకాశం లేకపోలేదు. అది ఇరాన్ నేరుగా చేస్తుందా లేక మద్దతు ఇస్తున్న హిజబుల్లా, ఎమెన్లోని హౌతీ సాయుధ సంస్థలతో చేయిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. హనియే హత్యను ఐరాస భద్రతా మండలి బుధవారం నాటి అత్యవసర సమావేశం ఖండించింది. దీని పర్యవసానాలు మధ్య ప్రాచ్యంలో పూర్తి స్థాయి యుద్ధానికి దారితీయకుండా చూడాలని కోరింది. హనియే హత్యను చైనా, రష్యా, అల్జీరియా నిర్ద్వందంగా నిరసించగా అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్ ఈ ప్రాంతంలో పరిస్థితులు దిగజారటానికి కారకులైన వారికి ఇరాన్ మద్దతు ఇవ్వటమే కారణమని ఎదురుదాడికి దిగాయి. తాము ఎంతో సంయమనంతో ఉన్నామని అయితే నిర్ణయాత్మకంగా హనియే హత్య మీద స్పందించేందుకు తమకు హక్కు ఉందని ఐరాసలో ఇరాన్ రాయబారి స్పష్టం చేశాడు. దీనికి ఇజ్రాయిల్తో పాటు అమెరికా కూడా బాధ్యత వహించాల్సిందే అన్నాడు. హత్యతో తమకేమీ సంబంధం లేదని, ఈ కారణంగా యుద్ధ అవసరం లేదని అమెరికా సన్నాయి నొక్కులు నొక్కింది. ఇరాన్ మీదే చర్యలు తీసుకోవాలంటూ దొంగే దొంగ అన్నట్లుగా ఇజ్రాయిల్ ఎదురుదాడికి దిగింది. అంతర్జాతీయ కోర్టులు తీర్పు చెప్పినా, యావత్ ప్రపంచం ఖండిస్తున్నా ఇజ్రాయిల్ ఖాతరు చేయటం లేదు. అడ్డగోలుగా భద్రతా మండలిలో అమెరికా ఇస్తున్న మద్దతు బయట అందిస్తున్న మిలిటరీ ఇతర సాయమే దాని దురాగతాలకు కారణం.ప్రపంచ శాంతి శక్తులు ఇప్పటి వరకు స్పందించింది ఒక ఎత్తు కాగా, మరింతగా రంగంలోకి దిగితేనే వాటికి అడ్డుకట్టపడుతుంది.

# స్తంభించిన మైక్రోసాఫ్ట్ - గ్లోబల్ పాఠాలు




జులై 19న ప్రపంచ వ్యాప్తంగా ఐ.టి సర్వీసులు హఠాత్తుగా ఆగిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా 85 లక్షల మైక్రోసాఫ్ట్ కంప్యూటర్లు పనిచేయడం మానేశాయి. విమానాలు, బ్యాంకులు, రైళ్లు, ప్రభుత్వ వ్యవహారాలు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. గ్రౌండ్ స్ట్రైక్ అనే సైబర్ సెక్యూరిటీ ప్రొవైడర్ విడుదల చేసిన తప్పుడు అప్‌డేట్ వల్ల, మైక్రోసాఫ్ట్ విండోలు క్రాష్ అయి 'బ్లూ స్క్రీన్ డెత్' అనే ఒక సాంకేతిక సమస్యలో ఇరుక్కుపోయాయి. అయితే ఇవేవీ శత్రు హ్యాకర్లు చేసిన దాడులు కావు. ఏ సంస్థ అయితే సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలో ఆ సంస్థ సృష్టించిన పరిస్థితే ఇది. 2010లో కూడా ఇలాగే జరిగింది. ఈ గ్రౌండ్ స్ట్రైక్ కంపెనీకి ఇప్పుడు సీఈఓ గా ఉన్న జార్జ్ కర్ట్జ్, అప్పుడు యాంటీ వైరస్ కంపెనీ 'మెకాఫే' సీటీవో గా ఉన్నాడు. మెకాఫే విడుదల చేసిన ఒక అప్‌డేట్ వల్ల మిలియన్ల సంఖ్యలో మైక్రోసాఫ్ట్ విండోలు ప్రపంచ వ్యాప్తంగా క్రాష్ అయ్యాయి. చివరికి మెకాఫే ని అమ్మేయాల్సి వచ్చింది. అప్పుడు జార్జ్ కర్ట్జ్ రాజీనామా చేసి, ప్రారంభించిన మరో సైబర్ సెక్యూరిటీ కంపెనీనే ఈ క్రౌడ్ స్ట్రైక్. 2010 వైఫల్యాల నుండి ఈ కర్ట్జ్ గాని, మైక్రోసాఫ్ట్ కానీ, నియంత్రణ సంస్థలు గాని ఏమీ నేర్చుకున్నట్టు లేదు. తప్పులు చేసుకుంటూ పోయి నేటి సంక్షోభానికి కారణమయ్యారు. క్లౌడ్ స్ట్రైక్‌కు రాజకీయ వర్గాల్లో, ఇంటెలిజెన్స్ వ్యవస్థలలో శక్తివంతులైన స్నేహితులు ఉన్నారు. రష్యా తమ ఈ మెయిల్లను హ్యాక్ చేసి, అమెరికన్ ఎన్నికలలో జోక్యం చేసుకున్నదని 2016లో అమెరికా ఎన్నికల్లో పోటీ చేసిన హిల్లరీ క్లింటన్ ఆరోపించగా అందుకు తమ దగ్గర రుజువులు ఉన్నాయని 'క్లౌడ్ స్ట్రైక్' ప్రకటించింది. కానీ ఈ ఆరోపణలు పూర్తిగా తప్పని తేలింది. అంతేకాక హిల్లరీ క్లింటన్ ఎన్నిక ప్రచార ధోరణులు, లిబియా ఆక్రమణలో ఆమె పాత్ర, వికీలీక్స్ ద్వారా బయటకు వచ్చి అపఖ్యాతి పాలైంది. క్లౌడ్ స్ట్రైక్ సీఈవో చైనా మీద కూడా హ్యాకింగ్ ఆరోపణలు చేశాడు. ఇజ్రాయిలీ సైబర్ సెక్యూరిటీ సంస్థలతో క్లౌడ్ స్ట్రైక్‌కు బలమైన సంబంధాలే ఉన్నాయని గమనించాలి. క్లౌడ్ స్ట్రైక్ నిర్లక్ష్యాన్ని, తప్పులను నియంత్రణ అధికారులు సహించి, రక్షించడానికి ఇటువంటి రాజకీయ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలతో వున్న సంబంధాలే కారణం కావొచ్చు. ఇంతటి విపత్తు జరిగినా, ఒప్పందం ప్రకారం, తీసుకున్న ఫీజులను వెనక్కి చెల్లిస్తే చాలు. 'జులై 19 సంఘటన వల్ల చేయాల్సి వచ్చే అదనపు పనికి" ఉద్యోగులకు పది డాలర్ల ఉబర్ ఆహారపు గిఫ్ట్ కార్డులను ప్రకటించేంత తేలికగా దీన్ని తీసుకున్నారు. తన సాఫ్ట్‌వేర్‌తో పునరావృతమవుతున్న ఈ సంఘటనలకు మైక్రోసాఫ్ట్ కూడా బాధ్యత నుంచి తప్పించుకోలేదు. ఈ క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ అనేది లైనెక్స్ సర్వర్లను దెబ్బ తీయలేకపోయింది. వ్యక్తిగత కంప్యూటర్లపై గుత్తాధిపత్యం కలిగిన ఖరీదైన మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ కంటే, ఉచితంగా లభించే లైనెక్స్ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ సుస్థిరంగా, సురక్షితంగా ఉందని రుజువైంది. మైక్రోసాఫ్ట్‌లా కాకుండా, లైనెక్స్ ఎప్పటికప్పుడు బహిరంగంగా పరీక్షింపబడే ఓపెన్ సోర్స్‌గా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. సాఫ్ట్‌వేర్ క్లౌడ్ సర్వీసుల కోసం మనం అమెరికా గుత్తాధిపత్య కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ లపై దాదాపు పూర్తిగా ఆధారపడుతున్నాం. ఒకే ఒక తప్పుడు అప్‌డేట్ మొత్తం ప్రపంచాన్నే కుదిపివేసిన పరిస్థితుల్లో ఉన్నాం. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, టెలి కమ్యూనికేషన్లు, ఆరోగ్యం, విద్యుత్ సరఫరా, విమానాలు, రైళ్లు లాంటి కీలక రంగాలన్నీ కూడా ఈ కంపెనీలపై ఆధారపడి ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉన్న ఈ కంపెనీలు, దేశ సార్వభౌమత్వానికి కూడా ముప్పుగా మారగలవు. అమెరికా నిఘా వ్యవస్థలైన అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ, సిఐఏ సాంకేతిక ఉత్పత్తులలోకి ఎంత విస్తృతంగా చొచ్చుకొని పోయి ఉన్నాయనేది వికీలీక్స్ 2013 లోనే బట్టబయలు చేసింది. బుల్‌రన్ అనే కోడ్ పేరుతో, ఎన్ఎస్ఏ ఒక ప్రోగ్రాం నడిపింది. సాంకేతిక ఉత్పత్తుల, భద్రతా వ్యవస్థలను ఛేదించడం దీని లక్ష్యం. దీనికోసం ఈ కంపెనీలతో కలసే, 'బ్యాక్ డోర్' అనే పేరుతో ఒక నిఘాను, దాదాపు ప్రతి సాంకేతిక ఉత్పత్తిలో చొప్పిస్తారు. కమ్యూనికేషన్ పరికరాలు, ఎంక్రిప్షన్ సాఫ్ట్‌వేర్‌లు, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఆండ్రాయిడ్ లాంటి ఆపరేటింగ్ వ్యవస్థలు, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ లాంటి బహుళ ప్రాచుర్యంలో ఉన్న సేవలు అన్నింటిలోనూ ఈ 'బ్యాక్ డోర్' ప్రవేశ పెట్టబడి ఉంటుంది. అమెరికా నిఘా వ్యవస్థల కోసం ఈ బ్యాక్ డోర్ పని చేస్తూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సిఐఏ చేస్తున్న హ్యాకింగ్ విస్తృతిని వికీలీక్స్ 2017లో 'వాల్ట్ 7' పత్రంలో వెల్లడి చేసింది. వేల సంఖ్యలో ఉన్న సిఐఏ హ్యాకింగ్ వ్యవస్థలు, ట్రోజన్లు, వైరస్ లతో ఐఫోన్, ఆండ్రాయిడ్ లాంటి స్మార్ట్ ఫోన్లను, ఐపాడ్లను, స్మార్ట్ టీవీలను తమ నియంత్రణలోకి తీసుకొంటున్నాయి. మనం మాట్లాడేవన్నీ రహస్యంగా వినే ఆయుధాలుగా మారుతున్నాయి. కొత్తగా వస్తున్న కార్లు, ట్రక్కులలో ఉండే నియంత్రణా వ్యవస్థలలో కూడా వీటిని చొప్పించవచ్చు. సిఐఏ ఇంకొన్ని కొత్త పద్ధతులను కూడా అభివద్ధి చేసింది. స్మార్ట్ ఫోన్లను హ్యాక్ చేసి వాట్సాప్, సిగల్, టెలిగ్రామ్ లలో ఉన్నట్టు చెప్పబడుతున్న భద్రతా వ్యవస్థలను కూడా అధిగమించే కొత్త పద్ధతులు ఇవి. విండో ఆపరేటింగ్ సిస్టమ్‌ల మీద, ఇంటర్నెట్ రౌటర్ల పైన కూడా దాడి జరుగుతోంది. ఈరోజు రష్యాపై అమెరికా విధించినట్టుగా చటుక్కున ఆర్థిక ఆంక్షలు, విధించడమే కాదు. డిజిటల్ వ్యవస్థలను కూడా స్తంభింపజేస్తోంది. తద్వారా దేశాలను లొంగదీసుకుంటున్నది. టెక్నాలజీకున్న కీలక ప్రాధాన్యత రీత్యా దేశాల స్వతంత్రత నిలబడాలంటే దేశీయంగా, స్థానికంగా టెక్నాలజీ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడం ఒకటే మార్గం.